3లో

తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

2లో

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 80 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- గురువారం 20 మార్చి 2025

# పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు వీడ్కోలు సమావేశం




**ఖానాపూర్ మర్చి 19, ( పీసీ డబ్ల్యూ న్యూస్):** జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల దబీర్ పేటలో పదవ తరగతి విద్యార్థిని,విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు కిష్టయ్య మాట్లాడుతూ బాగా కష్టపడి చదివి మంచి జిపిఏ సాధించి మీ తల్లిదండ్రులకు, పాఠశాలకుమీ ఊరికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. మంచి అలవాట్లతో,సత్ప్రవర్తనతో మంచి పౌరులుగా ఎదగాలన్నారు. నేడు వీడ్కోలు పొందుతున్న పదవ తరగతి క్లాస్ టీచర్ అయిన మదన్ మాట్లాడుతూ మన ప్రయాణం బస్సు ప్రయాణం లాంటిది బస్ స్టేజ్ రాగానే మనం దిగిపోవాల్సి ఉంటుంది కావున విద్యార్థి జీవితంలో ఈ వీడ్కోలు అనేది సర్వసాధారణం. కానీ మన ప్రయాణం అక్కడితోటే ఆపక గమ్యస్థానం చేరేవరకు మన ప్రయాణాన్ని కొనసాగిస్తూ ఉండాలి. అప్పుడే మనం అనుకున్న లక్ష్యానికి చేరుకుంటామన్నారు. వీడ్కోలు ఇచ్చే 9వ తరగతి ఉపాధ్యాయుడు రాజశేఖర్ మాట్లాడుతూ సమయం చాలా విలువైంది ఆ సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం అలవాటు చేసుకోవాలి. జీవశాస్త్ర ఉపాధ్యాయుడైన లింగారెడ్డి మాట్లాడుతూ మనం ఎప్పుడైనా మంచి మిత్రులతో మాత్రమే ఫ్రెండ్షిప్ చేయాలని, మనకంటే వయసులో పెద్దవారు తెలివైన వారితో ఎక్కువ సమయం కేటాయిస్తే ఎన్నో విజ్ఞాన విషయాలు తెలుస్తూ మంచి మార్గంలో పయనించడానికి దిక్సూచిగా మారుతాయి అన్నారు. ఆంగ్లం మాస్టారు భాస్కర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మీరు రాసి పరీక్షలో పాస్ కావాలని అనుకోవడం సర్వసాధారణం కానీ ఒకవేళ ఫెయిల్ అయితే నిలదొక్కుకునే ఆ ధైర్యం,దృఢ సంకల్పం అలవాటు చేసుకోవాలన్నారు. చాలామంది విద్యార్థిని విద్యార్థులు ఫెయిల్ అయితే భవిష్యత్తు లేదన్నట్టు క్షణికావేశంలో అమూల్యమైన తమ జీవితాల్ని నాశనం చేసుకుంటున్నారు అన్నారు. హిందీ ఉపాధ్యాయులు సుధాకర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి స్ట్రాంగ్ మైండ్ సెట్ తో నేను సాధించగలను, నేను ఏదైనా చేయగలను, నేను రాసే ప్రతి పరీక్షలో మంచి ప్రగతి సాధించగలను నేను ధైర్యంగా పోరాడగలను అనే ఆలోచనలను అలవాటు చేసుకోవాలన్నారు. కానీ వీక్ మైండ్ సెట్ తో నేను ఏదీ చేయలేను,నావల్ల కాదు, నేను పాస్ కాలేను,ఎప్పుడు ఓడిపోతూనే ఉంటా,అనే ధోరణిని విడిచి పెట్టాలన్నారు. మీరు చదివేటప్పుడు 3" %లా%"లను గుర్తు పెట్టుకోవాలన్నారు. మొదటిది ప్లానింగ్, రెండవది ప్రిపరేషన్ లేదా ప్రాక్టీస్, ఇక మూడవది ప్రజెంటేషన్. ఈ విధంగాఏ పరీక్షలోనైనా ప్లానింగ్ తోటి రాస్తే ఎటువంటి పరీక్షలో అయినా కూడా సులువుగా విజయం సాధించినారు.తెలుగు ఆచార్యులు మాట్లాడుతూ పరీక్ష గదిలోకి వెళ్ళగానే భయపడకుండా ధైర్యంగా మీకు వచ్చిన సమాధానాలను ప్రశాంతంగా రాయాలని అన్నారు. మొదటి పరీక్ష తెలుగే కాబట్టి చాలామంది భయాందోళనకు గురి అయ్యి ఫీల్ అవుతూ ఉంటారు వారికి రాక కాదు, వారు భయంతోటే రాయలేకపోతున్నారు కావున భయాన్ని విడి ధైర్యంగా రాయాలన్నారు. ఈ కార్యక్రమంలో వీడ్కోలు పొందుతున్న విద్యార్థులు వీడ్కోలు ఇచ్చే విద్యార్థులు మాట్లాడి అందరి హృదయాలను కరిగించే విధంగా షో కాస్త వాతావరణాన్ని, అందర్నీ దుఃఖంలో ముంచేశారు. ఈ కార్యక్రమంలో దబిరిపేట గ్రామస్తుడు యువకులలో ఉత్తేజాన్ని, సహాయం చేసే గుణాన్ని పెంపొందిస్తూ,యువశక్తిగా ఎదుగుతున్న ధనుసరి సురేష్ పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ప్యాడ్స్,జామెంట్రీ బాక్స్,పెన్సిల్,పెన్నులు బహుకరించి తమ ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు అతనికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. విద్యార్థులకు హాల్ టికెట్స్ ప్రధానం చేయడం జరిగింది విద్యార్థులందరూ పసందైన భోజనాన్ని ఆరగించి, ఉత్సాహంగా నృత్యాలతో ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయడం జరిగింది.

# పాఠశాలలో విద్యార్థులచే చేపలు కడిగిస్తారా....

**- దబీరుపేట గ్రామంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన సంఘటన..**

**- పాలకుల పట్టింపు లేకపోవడమా..**

**- మండల అధికారుల నిర్లక్ష్యమా**

**మండల అధికారులకు ఉపాధ్యాయులకు ఇంకా ఏదైనా ఉన్నాయా?**




**ఖానాపూర్ మర్చి 19, ( పీసీ డబ్ల్యూ న్యూస్):** ఖానాపూర్ మండలంలోని దబ్బీర్ పేట పాఠశాలలో బడి చెప్పే పంతులకు చేపల కూర మీదున్న మక్కువ పై పాఠశాల పక్కనే ఉన్న చెరువులో గ్రామస్తులు చేపలు పడుతుండగా విద్యార్థులతో తెప్పించి పాఠశాల ఆవరణలోనే చేపలను పాఠశాల విద్యార్థితోనే ఆ పంతులు పక్కనే ఉండి శుభ్రంగా కడిగించి ముక్కలు కోయించిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నిత్యం ఏదో ఒక సంఘటనలతో వార్తల్లో నిలిచే వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలం దబీరుపేట గ్రామంలోని పాఠశాల మరొక తాజా సంఘటనతో విద్యార్థుల తల్లిదండ్రులను మేధావులను ముక్కున వేలు వేసుకునేలా చేసింది. వివరాల్లోకి వెళితే మండలంలోని అశోక్ నగర్ స్కూల్ కాంప్లెక్స్, స్థానిక ఎంఈఓ సొంత గ్రామ పక్కనే ఉన్న టీచర్ల ప్రైవేటు దందా, విద్యార్థులతో వెట్టి చాకిరి పనులతో ప్రభుత్వ ఉపాధ్యాయులపై మండల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు చెప్పి వారిని ప్రయోజకులుగా చేయాల్సిన బడిపంతుళ్లు విద్యార్థులతో వెట్టి చాకిరి చేయించడంపై పాలకుల పట్టింపు లేకపోవడము.. అధికారుల అలసత్వమూ కొట్టొచ్చినట్టు కనబడుతుంది.

# డైలీ వేజ్ కార్మికులకు గొడ్డలి పెట్టుగా మారిన జీవో నెం.64ను తక్షణమే రద్దు చేయాలని కార్మికుల సమ్మె..




**గార్ల, మార్చి 19 (పి సి డబ్ల్యూ న్యూస్):** గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్ గ్ లలో డైలీ వేజ్ కార్మికులకు గొడ్డలి పెట్టు గా మారిన జీవో నెం.64ను తక్షణమే రద్దు చేయాలని సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.గిరిజన ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలో డైలీ వేజ్ కార్మికులుగా విధులు నిర్వహిస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని గిరిజన ఆశ్రమ పాఠశాలలు,హాస్టల్ డైలీ వేజ్, ఓట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర పిలుపు మేరకు చేపట్టిన సమ్మె బుధవారం మూడవ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు సంఘీభావం తెలిపి శ్రీనివాస్ మాట్లాడారు.గత ప్రభుత్వం తెచ్చిన జీవో నెం.64 వలన డైలీ వేజ్ కార్మికులు తీవ్రంగా నష్ట పోతున్నారని, వేతనాలు పెంచాల్సిన ప్రభుత్వం ఈ జీవో వలన వేతనాలు తగ్గించడం ద్వారా గత 30 సంవత్సరాలు గా పని చేస్తున్న కుటుంబాలు పస్తులుండాల్సిన దుస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన నిత్యావసర వస్తువుల కు అనుగుణంగా వేతనాలు పెంచాలనీ డిమాండ్ చేశారు. ఈ సమ్మెకు సిపిఎం మండల కార్యదర్శి అలవాల సత్యవతి సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ సమ్మెలో బి.వీరన్న,ఈ.సత్యం, నరసింహారావు,శోభారాణి, లక్ష్మి,సూరమ్మ, తిరుపతమ్మ,నవీన్, రమణ తదితరులు ఉన్నారు.

# ఎస్సీ బిల్లు ప్రవేశ పెట్టిన సందర్భముగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయము లో సి ఏం చిత్ర పటానికి పాలాభిషేకం



**జగిత్యాల, మర్చి 19 ( పిసిడబ్ల్యూ న్యూస్ ):** శాసనసభలో కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టి, ఆమోదం పొందిన సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా మాజీ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు ధుమాల రాజ్ కుమార్ ఆద్వర్యం లో జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన జగిత్యాల నియోజకవర్గ నాయకులు,అంబేద్కర్ సంఘం సభ్యులు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు అడువాల జ్యోతి లక్ష్మణ్, గిరి నాగభూషణం, మాజీ సర్పంచ్ బోనగిరి నారాయణ, దుమాల తిరుపతి, కొంగర పవన్, దుమాల గంగాధర్, నక్క గంగాధర్, మ్యాకల పవన్, మేక పవన్,సంకె మహేష్, గజ్జెల రాజు, మహేశ్వర్ రెడ్డి,క్రాంతి, డాన్ శ్రీను, ఎవుసం గంగాధర్, దుమాల చంద్రం, దుమల శ్రీనివాస్, ఇప్పల భూమయ్య, మహేశ్వర్ రావు,మసీదు రాజాం, తడగొండ భూమయ్య,తడగొండ లక్ష్మణ్,కిషన్,బొల్లారపు మహేష్, బడుగు శ్రీనివాస్, నరేష్, రెండ్ల మహేష్, నాయకులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్ని అంటిన రవీంద్ర ప్లే స్కూల్ దర్పణ్ - 2025 సంబరాలు

**జగిత్యాల, మర్చి 19 ( పిసిడబ్ల్యూ న్యూస్ ):** పట్టణం లోని రవీంద్ర ప్లే లో ఘనంగా రవీంద్ర దర్పణ్ – 2025పేరిట 12వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల నిర్వాహకులు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులకు కనువిందు చేసాయి. దశావతారం, శివ తాండవం మరియు చిన్నారుల భరతనాట్యం, లతో పాటు విద్యార్థుల తల్లులు చేసిన నృత్యాలు, నర్సరీ పిల్లలు అమ్మ పాట పైన వారి తల్లులతో చేసిన నృత్యాలు అలరించాయి. ఈ ఆధునిక యుగంలో తల్లిదండ్రులు ఇద్దరు ఉద్యోగానికి అంకితమై పిల్లలను అయాలకు అప్పజెపుతూ వుంటే పిల్లలు పడుతున్న బాధలను వివరిస్తూ చేసిన నాటిక పోషకులను మంత్రముగ్ధులను చేసింది. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు సుమన్ రావు, ట్రస్మా జిల్లా అధ్యక్షులు మరియు పాఠశాల డైరెక్టర్ బి. శ్రీధర్ రావు – రజిత, హరిచరణ్ రావు, మౌనిక– హరి చరణ్ రావు, కిషన్, రాజు లతో పాటు పోషకులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# రేవంత్ రెడ్డి ప్రభుత్వ బడ్జెట్ హామీలకు అనుగుణంగా లేదు.

## • CPI ML మాస్ లైన్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి...-జూపాక శ్రీనివాస్



**కరీంనగర్ జిల్లా, మార్చ్19(పీసీడబ్ల్యూ న్యూస్):** 3 ,04 689 కోట్ల రూపాయల భారీ అంచనాల తో రాష్ట్ర ప్రభుత్వం తరపున మల్లు భట్టి విక్రమార్క ప్రవేశ పెట్టిన బడ్జెట్ అంకెలు, కేటాయింపులు ఘనంగానే కనిపించినా.. పాత బడ్జెట్ తరహా లోనే కొత్త మాటలతో వున్నది. అధికారంలోకి రావడానికి ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీ లకు అనుగుణంగా లేదు. అలానే వారి ఎన్నికల ప్రణాళిక లో ఇచ్చిన వాగ్దానాలను విస్మరించారు.ఆరు గ్యారంటీ లలో రెండూ, మూడు తప్ప మిగిలిన వాటి ఊసు, ప్రస్తావనే తీసుకురాలేదు. నిరుద్యోగ ఖాళీల భర్తీకి సంబంధించిన విషయం లేదు. అలానే విద్యారంగాన్ని గత ఏడాది కంటే స్వల్పంగా పెంచి చేతులు దులుపుకున్నారు. 58 ఇంటిగ్రేటెడ్ పాఠశాలల స్థాపన, దానికి కేటాయింపుల గురించి ఘనంగా ప్రకటించారు. కులాల వారీగా కాదని ప్రకటించడం గమనార్హం. మంచిదే. అయితే సుమారు 11 వేల ప్రభుత్వ పాఠశాలలు వసతులు లేక , సౌకర్యాలు లేక సతమత మవుతున్న పరిస్థితి వున్నది. ప్రతీ హైస్కూలు ను రెసిడెన్షియల్ పాఠశాల గా తీర్చి దిద్దితే ఎక్కువ మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు అవకాశం వుంటుంది. అది అందరికీ కామన్ విద్య అందుబాటులోకి వచ్చి విద్యారంగం అందరికీ సమాన అవకాశాలు ఇస్తుంది. అలానే విశ్వవిద్యాలయం లలో స్టాఫ్ లేక, వసతులు లేక , కొడిగట్టిపోతున్నాయి. ఉస్మానియా యూనివర్సిటీ కి 1000 కోట్లు, అలాగే కే.యు, శాతవాహన, పాలమూరు, మహాత్మాగాంధీ, తెలంగాణ యూనివర్సిటీ లకు 500 కోట్ల రూపాయల కేటాయించాలి. . బడ్జెట్ లో ఆ ప్రస్తావన లేదు. ఇక వైద్య ఆరోగ్యశాఖ కు అవసరానికి అనుగుణంగా నిధులు కేటాయించ లేదు. వ్యవసాయ రంగం కు తగిన నిధులు కేటాయించ లేదు. రైతు బరోసా, రైతు రుణ మాఫీకి ఆ నిధులు సరిపోవు. నీటి పారుదల కు అదే పరిస్థితి తలెత్తుతుంది. చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, సాగునీటి ప్రాజెక్టులకు తగిన నిధులు కేటాయించ లేదు. మొత్తం మీద భట్టి కాంగ్రెస్ రాష్ట్ర బడ్జెట్ మాటలు ఘనం కేటాయింపులు స్వల్పం లాగా పాత తరహా బడ్జెట్ దారిలోనే వున్నది. రాష్ట్ర ప్రజల ఆశల మీద నీళ్లు చల్లినట్లు వున్నది.o

## కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసిన: పురుమల్ల శ్రీనివాస్



**కరీంనగర్ టౌన్, మార్చి 19(పిసిడబ్ల్యూ న్యూస్):** నగరంలోని స్థానిక జ్యోతినగర్ లో గల కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ కార్యాలయంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇప్పటివరకు అమలు చేసిన పథకాలు. మరియు అమలు చేయబోతున్న వాటి గురించి మరియు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నేడు రాజీవ్ యువ వికాసం, బీసీ,ఎస్సీ,ఎస్టీ కులాల సవరణ బిల్లు ఆమోదం మరియు రానున్న రోజుల్లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల మరియు మొదలగు వాటి గురించి అసెంబ్లీ నియోజకవర్గ ముఖ్య నాయకులు,కార్యకర్తలతో సమావేశం ఏర్పాటుచేసి, దిశ నిర్దేశం చేసిన కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ ఇట్టి కార్యక్రమంలో కరీంనగర్ రూరల్ మండలం అధ్యక్షుడు కంరెడ్డి రాంరెడ్డి, కొత్తపల్లి మండల అధ్యక్షుడు పంజాల స్వామి గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయిని తిరుపతి, కరీంనగర్,కొత్తపల్లి మండలాల అన్ని గ్రామాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరంగల్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో.. కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మల దగ్ధం






**హనుమకొండ మార్చి 19 (పిసి డబ్ల్యూ న్యూస్):** టీ-పీసీసీ ఆదేశాల మేరకు మొన్న జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై బిఆర్ఎస్ ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను చేసినందుకు నిరసనగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య అధ్యక్షతన వరంగల్ చౌరస్తా సెంటర్ లో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, జగదీష్ రెడ్డి దిష్టిబొమ్మల దగ్ధం చేసి తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ.. టిఆర్ఎస్ నాయకులకి హెచ్చరిక చేస్తున్నాం రాబోయే రోజుల్లో ఎలాంటి తప్పుడు వ్యాఖ్యలు మా ముఖ్యమంత్రి పైన గానీ, మంత్రులపై గానీ, ఎమ్మెల్యేలపై గానీ కాంగ్రెస్ పార్టీ నాయకులపై గానీ చేసిన చూస్తూ ఊరుకోమని తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్, బస్వారాజు శిరీష శ్రీమాన్,మాజీ కార్పొరేటర్లు తత్తరి లక్ష్మణ్, జన్ను అరుణ్,జన్ను రవి దామెర సర్వేశ్వర్, ఆడువాల గిరిధర్, బిళ్ళ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోరంటల రాజు, చాగంటి శ్రీనివాస్, కరాటే ప్రభాకర్,బోలుగొడ్డు శ్రీనివాస్, చంద్రమౌళి,కోదాటి అనిల్, దామోదర్, బొక్క భాస్కర్, మస్తాన్, జన్ను శ్యామ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొరివి పరమేష్, జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కుసుమ వరుణ్, యూత్ కాంగ్రెస్ తూర్పు అధ్యక్షులు సలీమ్ మరియు నాయకులు బందారి సదానందం,జంజిరాల వేణు,ఉమేందర్, కత్తెరశాల గణేష్, బండ్ల సురేందర్, ఇమ్రాన్, రమేష్, రాముల బాబు,అరెల్లి రవి, బాలు, వేణు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశలో అవకాశాలను అందిపుచ్చుకోవాలి

## - "యువజనోత్సవం" లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




**కరీంనగర్ జిల్లా, మార్చ్19(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా ప్రతినిధి తిమ్మాపూర్:విద్యార్థి దశలో వచ్చే అవకాశాలను అందిపుచ్చుకుని పలు రంగాల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువజనోత్సవం కార్యక్రమం తిమ్మాపూర్ లోని వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ విద్యార్థి దశలో స్వేచ్ఛ, అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు. ఈ దశలోనే చదువుతోపాటు సమాజ సేవను అలవర్చుకోవాలని సూచించారు. విద్యార్థులు వాలంటీర్లుగా, లీడర్లుగా సేవలు అందించడం కూడా ముఖ్యమేనని తెలిపారు. ఈ సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో వారు ఉన్నత శిఖరాలు చేరుకోవడానికి ఉపయోగపడతాయని పేర్కొన్నారు. నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ వెంకట రాంబాబు మాట్లాడుతూ జిల్లా స్థాయి యువజనోత్సవంలో భాగంగా 350 మంది విద్యార్థులకు వివిధ రకాల నైపుణ్యాల్లో పోటీ నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాస్థాయి విజేతలను రాష్ట్రస్థాయి పోటీలకు పంపిస్తామని అన్నారు. అనంతరం చిత్రలేఖనం, కవిత్వం వంటి వివిధ రంగాల్లో విజేతలకు జిల్లా కలెక్టర్ బహుమతులు ప్రదానం చేశారు. అంతకు ముందు మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పలుచట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో వాగేశ్వరి విద్యాసంస్థల జాయింట్ సెక్రటరీ శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపల్ సిహెచ్.శ్రీనివాస్, ప్రకాశ్ రెడ్డి, సాయినాథ్ పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చిత్రపటాలకు పాలాభిషేకం

## - వేడుకల్లో పాల్గొన్న 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ-రజాలి, నేతలు



**హనుమకొండ, మార్చి 19(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బీసీ రిజర్వేషన్ 42 శాతం చట్టబద్ధత కల్పించి, తెలంగాణ బీసీలకు న్యాయం జరిగేలా కృషి చేసి, ఎన్నో ఏండ్ల సుదిరిగా పోరాటమైన ఎస్సీ వర్గాలకు అసెంబ్లీలో ఆమోదం తెలిపిన సందర్భంగా, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశానుసారం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా 63 డివిజన్ కార్పొరేటర్ విజయ-శ్రీ రజాలి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంకా సరళ కార్యాలయం ఆవరణలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం కార్పొరేటర్ విజయ శ్రీ రజాలి మాట్లాడుతూ..కుల గణన పూర్తి చేసి బీసీ జనాభా లెక్క పక్కాగా తేల్చి విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో బీసీ కులాలకు 42% రిజర్వేషన్లు కల్పించి ఆ కోటాకు చట్టబద్ధత కల్పిస్తూ%ా% రాష్ట్ర శాసన సభలో బిల్లును ఆమోదించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా ఎస్. సి డిపార్టుమెంటు చైర్మన్ డాక్టర్ పి రామకృష్ణ మాట్లడుతూ .. 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించినందుకు గాను ఎన్నో ఏళ్ల నుంచి బీసీలు కులగనన విషయంలో మదన పడుతున్న సమయంలో బీసీ బిల్లును ప్రవేశపెట్టినందుకు 42% రిజర్వేషన్ కల్పించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ తోట వెంకన్న కార్పొరేట్ పోతుల శ్రీమాన్, జిల్లా నాయకులు వల్లాల జగన్ గౌడ్, జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ ఉపాధ్యక్షులు రణధీర్, భాస్కర్, వినయ్ కుమార్, ఎర్ర మహేందర్, కిరణ్, మేరీ, సుకన్య, తాళ్ల పెల్లి సుధాకర్, ఈర మహేందర్,గొర్రె మహేందర్ , జయరాం, సుజాత, సుగుణ, ఝాన్సీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ లో బడుగు బలహీన వర్గాలకు మొండి చేయి.

## బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు పూర్వ జెడ్పీ చైర్ పర్సన్



**జగిత్యాల, మర్చి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లా బి ఆర్ యస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మరియు మాజీ జడ్పీ ఛైర్పర్సన్ దావ వసంత సురేష్ విలేఖరులతో సమావేశంలో మాట్లాడారు. కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ. ఎన్నో అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ. మహిళలకు 2500/-పెన్షన్ ఇస్తామని చెప్పారు. దాని ఊసే లేదు. కాలేజీ విద్యార్థినిలకు స్కూటీ ఇస్తామన్నారు దాని ఊసే లేదు. కళ్ళబోల్లి మాటలు, దొంగ మాటలు చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పాలన చేతగావడం లేదు. తెలంగాణ పౌరుని గా తెలివి లేదా. నీకు చెప్పే వాళ్ళు లేరా. 8లక్షల కోట్ల అప్పు అంటూ 6500 కోట్ల వడ్డీ కడుతున్నామని. ఇప్పటివరకు మీరు 1లక్ష 50వేల కోట్ల అప్పులు చేశారని పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలో ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టి తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేశామని. ఉద్యోగ నోటిఫికెషన్లు ఇచ్చింది మేము. ఎలక్షన్ కోడ్ వల్ల ఆగిపోతే. మేమే ఇచ్చినమని గొప్పలు చెప్పుకోవడం. నీవు రాష్ట్రాన్ని నడుపలేవు. ప్రజలకు చేతులెత్తి దండం పెట్టి క్షమాపణ చెప్పు అన్నారు. కేసీఆర్ హయాంలో ఏ లోటు లేకుండా తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉంది. దావ వసంత సురేష్ మాట్లాడుతూ. బడ్జెట్ లో ఎటువంటి సామాజిక న్యాయం లేదు. ఆరు గ్యారెంటీలకు మంగళం పాడిన సర్కార్ 420 హామీలు చెప్పి కేసీఆర్ సంక్షేమ పథకాలను పేరు మర్చి మభ్యపెట్టారు. అంబేద్కర్ అభయహస్తం ద్వారా దళితులకు 12లక్షలు ఇస్తామన్నారు. బడ్జెట్ లో దాని ఊసే లేదు. ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు 5లక్షలు ఇస్తామన్నారు. కల్యాణలక్ష్మి తులం బంగారం ఎగనామం పెట్టారు. పెన్షన్ పెంపు లేదు. కులవృత్తులను ఆగం చేసింది కాంగ్రెస్ సర్కార్ కేసీఆర్ పాలనలో అన్ని కుల వృత్తులను ప్రోత్సహించి ఆర్థికంగా సామాజికంగా ఎదిగే విధంగా ప్రోత్సహించింది.పంటలు ఎందుతున్నాయి. అవగాహన లేని ఇరిగేషన్ మినిస్టర్. పసుపు మద్దతు ధర లేదు. రైతు రుణమాఫీ, రైతు భరోసా ఇంకా అందలేదు. ఎరువుల కోసం రైతుల ఇబ్బందులు. గౌడ కార్మికుల ఊసే లేదు. మత్స్య పథకం ఊసే లేదు. మత్స్య సంపద పడిపోయింది. వాస్తవలకు దూరంగా బడ్జెట్ ఉంది. ఇంకా రైతు ఆత్మహత్యలు జరుగుతున్నాయి. జగిత్యాల మండలం వెల్దుర్తి గ్రామంలో రాజు అనే రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. రేవంత్ రెడ్డి అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి ఫై ద్రుష్టి పెట్టి మంచి పాలన అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్, అర్బన్ మండల అధ్యక్షులు తుమ్మ గంగాధర్, రూరల్ మండలం అధ్యక్షులు ఆనంద్ రావు, మాజీ కౌన్సిలర్ దేవేందర్ నాయక్, మాజీ జడ్పీటీసీ మహేష్, పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి, మాజీ ఏ ఎం సి చైర్మన్ శీలం ప్రియాంక ప్రవీణ్, మాజీ ప్యాక్స్ అధ్యక్షులు సత్యం రావు, ఆయిల్నేని వెంకటేశ్వర్ రావు, మజాహిర్ రిజ్వాన్, కల్లూరి హరీష్,నీలి ప్రతాప్, ప్రశాంత్ బాలే చందు అనురాధ తదితరులు పాల్గొన్నారు.



# 21న, జరిగే మహాధర్నాను హమాలీలు విజయవంతం చేయండి.

## - (సిఐటియు జిల్లా కార్యదర్శి) కుంట ఉపేందర్

**బయ్యారం, మార్చు 19 (పి సి డబ్ల్యూ న్యూస్):** ఈనెల 21న, హైదరాబాదులో జరిగే అసంఘటిత రంగ కార్మికుల మహాధర్నాలో హమాలీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ పిలుపునిచ్చారు. బుధవారం వేజేళ్ళ సైదులురావు భవనంలో జరిగిన హమాలీ కార్మికుల జనరల్ బాడీ సమావే శంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని అనేక సంవత్సరములుగా వివిధ రూపాల్లో పోరాటాలు చేస్తున్న పాలకులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత చట్టం ఏర్పాటు చేయాలని రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మండా రాజన్న, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నంబూరి మధు, సిఐటియు మండల కన్వీనర్ వల్లాల వెంకన్న, అంగిరేకుల నాగేశ్వరరావు, వెన్ను మోహన్, పురుషోత్తం, పెంటయ్య, అప్పయ్య, లక్ష్మీపతి, రాము, సోమిరెడ్డి పాల్గొన్నారు.

# నేడు మంత్రి సీతక్క బయ్యారం పర్యటన...



**బయ్యారం మార్చి 20 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్ శాఖ మరియు జిల్లా మంత్రి దానసరి సీతక్క మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన మరియు ప్రారంభోత్సవ కార్యక్రమాలలో పాల్గొననున్నారు. సుమారు 10 కోట్ల వ్యయంతో గత, ప్రస్తుత పనులకు గాను లక్ష్మీ నరసింహ పురం నుండి బయ్యారం మండల కేంద్రం వరకు రహదారి పనులకు ప్రారంభోత్సవం, వినోబా నగర్, గౌరారం రహదారి నిర్మాణ పనుల శంకుస్థాపన, బయ్యారం నుండి మొట్ల తిమ్మాపురం మార్గంలో నిర్మించిన బ్రిడ్జి నిర్మాణ ప్రారంభోత్సవం, బయ్యారం నుండి కోడగడ్డ బ్రిడ్జ్ మరియు రహదారి ప్రారంభోత్సవం, తదితర పనులు గాను ప్రారంభోత్సవ శంకుస్థాపన లకు గాను జిల్లా ఇన్చార్జి మంత్రి బయ్యారం సబ్ డివిజన్ కు రానున్నారు. వీటితోపాటు బయ్యారం మండల అభివృద్ధి పనులకు గాను పర్యటన చేయనున్నారు. సీతారామ, మరియు పాకాల చెరువు బయ్యారం చెరువు లింకు పనులకు గాను దేవాదుల ఎత్తు పోతుల పథకం ద్వారా బయ్యారం పెద్ద చెరువు నీటి లభ్యతపై పర్యవేక్షణ చేయనున్నారు. వీటితోపాటు పలు పాఠశాలలు, మరియు కేంద్రీకృత కళాశాల అభివృద్ధి కోసం, ఇందిరమ్మ గృహ సముదాయం, యువ వికాసం, మరియు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేయనున్నారని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, బయ్యారం సొసైటీ చైర్మన్ మధుకర్ రెడ్డి, ఇల్లందు వ్యవసాయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు, గార్ల అధికార పక్ష నేతలు తెలిపారు.

**ప్రజల ఆకాంక్ష:** అన్ని వనరులు, పర్మిషన్లు ఉన్న సితారామ ప్రాజెక్టు ద్వారా బయ్యారం చెరువుని బ్యాలెన్స్ రిజర్వాయర్ చేయాలని మరియు వేరే విధంగా వచ్చే జల నిధులను సేకరించాలని మండల ప్రజలు ఆకాంక్షిస్తున్న తరుణంలో, కేంద్ర ప్రభుత్వ రంగ స్టీల్ పరిశ్రమ ను ఎన్నికల వాగ్దాన నిబంధనల కోసం కాకుండా నిజరూపంగా నిర్మించి బయ్యారం యువతకు మరియు మహబూబాబాద్,ఉమ్మడి ఖమ్మం జిల్లా, వరంగల్ జిల్లా యువతకు ఉపాధి,ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పలువురు డిమాండ్ చేయనున్నారు.

# రాజీవ్ యువ వికాస పథకం సద్వినియోగం చేసుకోవాలి

**● ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి పసునూరి మనోహర్**



**హనుమకొండ, మార్చి 19(పిసిడబ్ల్యూ న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకం లో భాగంగా అన్ని కులాల వారికి స్వయం ఉపాధి కల్పించేందుకు రూ. 400000/- వరకు ఆర్థిక సహాయం అందిస్తోందని, యువత, బడుగు, బలహీన వర్గాలు సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి పసునూరి మనోహర్ ఒక ప్రకటనలో అన్నారు.దీనిలో కనీసం 60 -80 సబ్సిడీ కూడా అందిస్తోందని,దరఖాస్తు కు కావాల్సినవి 1)ఆధార్, 2)కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరి (అన్ని కులాల వారికి ) 3)పాన్ కార్డు, 4) పాస్పోర్ట్ ఫోటో,5)లబ్ధిదారుడి ఫోన్ నంబర్.ముఖ్య సూచన ఒక రేషన్ కార్డులోని సభ్యులలో ఒకరికి మాత్రమే అవకాశం కలదన్నారు.**ఉపాధి అంశాలు-వ్యవసాయ అంశాలు** 1)ఎద్దుల బండ్లు, 2)ఆయిల్ ఇంజిన్, 3)పంప్ సెట్, 4)ఎయిర్ కంప్రెషర్, 5)పత్తి సేకరణ యంత్రం, 6)వేరుషనగ మిషన్, 7.వర్మీ కంపోస్ట్ 8. ఆయిల్ ఫామ్ పంట **పశుపోషణలో..** 1)గేదెలు,2)ఆవులు, 3) డైరీ ఫారం,4)కోడిగుడ్ల వ్యాపారం, 5)చేపల వ్యాపారం, 6)మేకల పెంపకం,7)పాల వ్యాపారం, 8)పౌల్ట్రీ ఫారం, 9)గొర్రెల పెంపకం**సొంత వ్యాపారం,,,** 1)ఎయిర్ కూలర్ల వ్యాపారం, 2)స్టీల్ సామాన్ల వ్యాపారం 3)ఆటోమొబైల్ షాపు, 4)బేకరీ షాపు, 5)గాజుల దుకాణం, 6)హెయిర్ కటింగ్ షాపు, 7)బుట్టల తయారీ షాపు, 8)బ్యూటీ పార్లర్ షాపు, 9)జనరల్ స్టోర్, 10)ఇటుకలు తయారీ వ్యాపారం. ఇలా నచ్చిన వ్యాపారం ఎంపిక చేసుకొని, రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక స్వలంబను సద్వినియోగం చేసుకోవాలని పసునూరి మనోహర్ పేర్కొన్నారు.

# బడ్జెట్‌లో పెన్షనర్ల, ఉద్యోగుల ప్రస్తావన లేకపోవడం శోచనీయం

**● SGPAT రాష్ట్ర ఉపాధ్యక్షులు, స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ వెలిశోజు రామ మనోహర్**



**హనుమకొండ, మార్చి 19 (పీసీడబ్ల్యూ న్యూస్):** అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో పెన్షనర్ల, ఉద్యోగుల ప్రస్తావన లేకపోవడం శోచనీయం, దురదృష్టకరమని రాష్ట్ర ఉపాధ్యక్షులు, స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ వెలిశోజు రామ మనోహర్ ఒక ప్రకటనలో అన్నారు. పెన్షనర్లకు, ఉద్యోగులకు పిఆర్సి జూలై 2023 నుండి అమలు కావలసి వున్నది.ఈ జనవరి 2025 వరకూ ఐదు (5) డి ఆర్ /డి ఏ లు పెండింగ్ లో వున్నాయని, అయినా 2025-26 రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో పెన్షనర్ల, ఉద్యోగుల ఊసే లేకపోవడం శోచనీయం అని, బడ్జెట్ ప్రవేశపెడుతూ.. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి రైతుల గురించి, విద్యారంగం గురించి, మహిళల గురించి, యువత గురించి పలు విశేషణాలతో కూడిన వ్యాఖ్యానాలు చేశారు. కానీ మూడు, నాలుగు దశాబ్దాల పాటు ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు తీసుకువెళ్ళి, లబ్ధి చేకూర్చిన పెన్షనర్ల గురించి ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం విడ్డూరంగా వుందని ఆవేదన వ్యక్తపరిచారు.బడ్జెట్ లో రాజకీయపరమైన విభేదాల మార్పు ఏమి కనిపించలేదని, గత ప్రభుత్వాల మాదిరిగానే ఆలోచన ధోరణి కొనసాగుతుందని విమర్శించారు. ప్రభుత్వం చేసే పనులను ప్రజల వద్దకు తీసుకువెళ్లి, ప్రచార కార్యక్రమం నిర్వహించే పెన్షనర్ల మద్దతు పొందే విధంగా ప్రభుత్వం తన విధానం మార్చుకోవాలని, పెన్షనరి బెనిఫిట్స్ గురించి ఏడాది కాలంగా పెన్షనర్లు ఎదురు చూస్తున్నా ,పట్టించుకోక పోవడాన్ని తప్పు పట్టారు. ఇప్పటికైనా పెన్షనర్ల ఉద్యోగుల కు నిధులు కేటాయించి, హక్కుగా రావలసిన బెనిఫిట్స్ అందించాలని వెలిశోజు రామ మనోహర్ పేర్కొన్నారు.

# పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ అమలు

**● వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

**హనుమకొండ, మార్చి 19(పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ పోలీస్ కమిషనరెట్ పరిధిలో జరిగే పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో అయా పరీక్ష కేంద్రాల వద్ద మార్చి 21 నుండి ఏప్రియల్ 4 వరకు సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని ఓ ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాలకు ఐదు వందల మీటర్ల దూరం వరకు ఇద్దరికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదే విధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, మూసివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు సీపీ గారు తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని సీపీ తెలిపారు.




# బీసీ సంక్షేమ సంఘం పోరాట ఫలితమే బీసీలకు 42% రిజర్వేషన్ బిల్లు

**● అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి ల చిత్రపటాలకు పాలాభిషేకం**

**● బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ గౌడ్**



**హనుమకొండ, మార్చి 19(పిసిడబ్ల్యూ న్యూస్):** జనాభాలో సగభాగానికి పైగా ఉన్న బీసీలకు జనాభా ప్రాతిపదికన విద్యా, ఉద్యోగ, రాజకీయ, సామాజిక, వ్యాపార, వాణిజ్య రంగాల్లో సమానమైన వాటా దక్కాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనన్న నేతృత్వంలో గత కొన్ని దశాబ్దాలుగా దేశవ్యాప్తంగా, రాష్ట్ర వ్యాప్తంగా బీసీలంతా ఏకమై ఉద్యమాలు, పోరాటాలు చేస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జోడో యాత్రలో భాగంగా తెలంగాణకు విచ్చేసిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తే జనగణనలో కులగణన చేపట్టి బీసీలకు చట్టసభల్లో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లను కల్పిస్తామని హామీనిచ్చారని, అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే కులగణన చేపట్టి రాష్ట్రంలో విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికలలో 42% రిజర్వేషన్లు కల్పించి...అసెంబ్లీలో బిల్లును ప్రవేశపెట్టి బీసీలకు న్యాయం చేస్తామని ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ కులగణన చేపట్టి బీసీల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ శాసనసభలో బిల్లు ప్రవేశపెట్టి, ఆమోదింప చేసినందుకు బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ నేతృత్వంలో బుధవారం హన్మకొండ అంబేద్కర్ జంక్షన్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, ఆయన మాటకు కట్టుబడి అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టడానికి కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ శాఖ మత్తులు పొన్నం ప్రభాకర్ గౌడ్ లు బిల్లు ప్రవేశపెట్టిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ గౌడ్ మాట్లాడుతూ.. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు లేని కారణంగా బీసీలు అన్ని రంగాల్లో వివక్షతకు గురై, వెనుకబడి పోతున్నారని, జనాభాలో 10 శాతం లేని అగ్రవర్ణ కులాలు అన్ని రంగాలను ఆక్రమించుకొని బీసీలను బానిసలుగా మార్చుతున్న తరుణంలో గత కొన్ని దశాబ్దాలుగా బీసీల హక్కులకై బీసీ సంక్షేమ సంఘం జాతీయ నేత జాజుల శ్రీనన్న ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తున్న తరుణంలో జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీ బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని గ్రహించి బీసీలకు రిజర్వేషన్లను కల్పించేందుకు ముందుకు వచ్చిందన్నారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల కోటాలో, విద్యా, ఉద్యోగ, రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లను కల్పించడాన్ని స్వాగతిస్తున్నామని, ఇదే తరహాలో కేంద్ర ప్రభుత్వంపై జనగణనలో కులగణన జరిగేలా ఒత్తిడి తెచ్చి చట్టసభల్లో రిజర్వేషన్లు బీసీల జనాభా ప్రాతిపదికల దక్కాలంటే పార్లమెంట్లో బీసీ బిల్లు పెట్టి ఆమోదింప చేసేలా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఆయన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బిజెపి, బీఆర్ఎస్ అధినాయకత్వాన్ని కోరారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్ల యాదవ్, బచ్చు ఆనందం, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు కాసాగోని అశోక్, మారగోని రవి, అరేగంటే నాగరాజు, తమ్మేలా శోభరాణి, సులోచన, ప్రమోద, పంజలా మధు గౌడ్, మేర్గు శంకర్, సుమన్ రాజు, నగేష్, అజయ్, నితిన్ పాల్గొన్నారు

# తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించిన బడ్జెట్



**హనుమకొండ, మార్చి 19(పిసిడబ్ల్యూ న్యూస్):** యావత్ తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించిన రాష్ట్ర రెండో బడ్జెట్ అని అటవీ శాఖ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సీఎం రేవంతన్న, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి బుధవారం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ తెలంగాణ ప్రాంత ప్రజల అవసరాలను గుర్తించి తగిన మేరకు కేటాయింపులు చేయడం హర్షణీయమని, డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ సమ్మిళిత వృద్ధిని ప్రతిబింబిస్తుందని భావిస్తున్ననన్నారు. ఒక వైపు అభివృద్ధి... మరోవైపు సంక్షేమాన్ని సముతుల్యత చేస్తూ... రాష్ట్ర బడ్జెట్ దిశానిర్దేశం చేసేలా ఉంది. రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలకు న్యాయం చేకూర్చే విధంగా ఉందని... ఉపాధి కల్పనకు ఊతం ఇస్తూ... మహిళా సంక్షేమం, యువత, దళితులు, గిరిజనుల సంక్షేమానికి దిక్సూచీలా ఉంది. యావత్ తెలంగాణ సమాజంలో అన్ని వర్గాల ఆకాంక్షలకు అద్దం పట్టేలా బడ్జెట్‌ను భట్టి విక్రమార్క రూపొందించడం ప్రసంసానీయం. సవాళ్ళపై స్వారీ చేస్తూనే... రాష్ట్ర బడ్జెట్ తెలంగాణ ప్రాంత ప్రజల ఆర్థిక స్థిరత్వానికి బాటలు వేస్తుంది.అసెంబ్లీ బడ్జెట్ ప్రవేశపెట్టిన భట్టి విక్రమార్క కి.... శాసనమండలిలో ప్రవేశపెట్టిన మంత్రి శ్రీధర్ బాబు కి అభినందనలు తెలిపారు.

# రాష్ట్ర బడ్జెట్ నిరాశగా ఉంది

**● ఈ ప్రభుత్వం నేమ్ చేంజరే కానీ గేమ్ చెంజర్ కాదు: చింత ప్రభాకర్ ఎమ్మెల్యే సంగారెడ్డి**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చి 19(పిసిడబ్ల్యూ న్యూస్):** డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క శాసన సభలో ప్రవేశ పెట్టిన రాష్ట్ర వార్షిక బడ్జెట్ డొల్ల అని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఓ ప్రకటనలో వెల్లడించారు.నమ్మి కాంగ్రెస్ కు ఓటు వేసిన పాపానికి ప్రజలను ముంచిన బడ్జెట్ ఇది. రేవంత్ రెడ్డి అసమర్థత వల్ల ఆర్థిక వ్యవస్థ పడిపోతుంది. ఇది మంచి ప్రభుత్వం కాదు ముంచే ప్రభుత్వం. బడ్జెట్ లో రూ.2500 మహాలక్ష్మి ఉసేలేదు కానీ అందాల పోటీలకు మాత్రం 250 కోట్లు పెట్టారు.వ్యవసాయ కూలీలకు బడ్జెట్ కేటాయించకపోవడం బాధకరం.రైతులను మోసం చేసేలా ఉంది ఈ బడ్జెట్. రైతులకు ఇచ్చిన హామీలు 42వేల కోట్లు అవసరం. ఎక్కడ బడ్జెట్ లో పెట్టకపోవడం చూస్తే. మరోసారి రైతులను మోసం చేయబోతున్నారని అర్థం అవుతుంది. అబద్దాలు. అంకెల గారడీ. 6 గ్యారంటీలకు పాతరేసేలా రాష్ట్ర బడ్జెట్ ఉంది. ఎన్నికలకు ముందు మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా పేర్కొన్న కాంగ్రెస్ నేతలు అధికారంలోకి వచ్చాక చిత్తుకాగితంగా మార్చినట్లు ఈ బడ్జెట్ ద్వారా వెల్లడైంది. కేవలం 36వేల కోట్లతో అభివృద్ధి ఎలా సాధ్యమో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పాలి....? ఈ బడ్జెట్ చూసిన తరువాత తెలంగాణ మహిళలు, వృద్ధులు, రైతులు నిరాశకు గురయ్యారు.బడ్జెట్ లో సంగారెడ్డి జిల్లాలోని సంగమేశ్వర బసవేశ్వర ఎత్తిపోతల ప్రస్తావన లేక పోవడం చాలా బాధాకరం అని అన్నారు.

# దేవన్నపేటలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటిలతో కలిసి పాల్గొన్న చైర్మన్ జంగా రాఘవ రెడ్డి







**హనుమకొండ, మార్చి 19(పిసిడబ్ల్యూ న్యూస్):** దేవన్నపేట లోని దేవాదుల పుంపు హౌస్ వద్దకు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, దేవాదుల పుంపు హౌస్ వద్ద 3rd ఫేస్ మోటర్‌ను మంత్రులతో కలిసి సందర్శించారు. పూజ కార్యక్రమం అనంతరం నిర్వహించిన ప్రెస్ మీట్ లో చైర్మన్ జంగా రాఘవరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీ హరి, హన్మకొండ కలెక్టర్ ప్రావీణ్య తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మ వెంకన్న చేసిన సేవలు మరువలేనివి..

**-మున్నూర్రు కాపు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరి శంకర్...**





**కరీంనగర్ జిల్లా, మార్చి 19(పిసిడబ్ల్యూ న్యూస్):** మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ బొమ్మ వెంకటేశ్వర్లు వర్ధంతి సందర్భంగా కరీంనగర్ లో పలు కార్యక్రమాలు నిర్వహించారు. బొమ్మకల్ లోని మున్నూరు కాపు వసతి గృహంలో బొమ్మ వెంకన్న విగ్రహానికి మున్నూరు కాపు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరి శంకర్ పూలమాలలువేసి నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్రంలో మున్నూరుకాపులను ఏకతాటి పైకి తీసుకువచ్చిన ఘనత బొమ్మ వెంకన్నకే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్వి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు అందజేత





**పరకాల, మార్చి 19(పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల మండలం నాగారం గ్రామంలో జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో టిఆర్ ఎస్వి పరకాల మండల అధ్యక్షులు గొట్టే అజయ్ పోతరాజు బుధ వారం విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు అందించి, ఎగ్జామ్స్‌లో మంచి ర్యాంకు సాధించి, ఉన్నత స్థాయిలో నిలవాలని ఆల్ ది బెస్ట్ చెప్పారు. విద్యార్థులు ఎగ్జామ్స్ లో మెరిట్ మార్క్స్ సాధించి స్కూలుకు, తల్లిదండ్రులకు పేరు, ప్రఖ్యాతులు తీసుకు రావాలని విద్యార్థులకు సూచించారు. మనో జ్ అల్లే, రాజ్ కుమార్ (మైఖేల్), బండారి రవికుమార్ పాల్గొన్నారు.



## 108 వాహనంలో ప్రసవించిన మహిళ...

**బయ్యారం, మార్చ్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** నేటి కాలంలో సాధారణ ప్రసవాలు అరుదుగా ఉంటున్న నేపథ్యంలో ఈ విధంగా మార్గమధ్యంలో సహజ ప్రసవం జరగడం, గ్రామస్థుల ందరినీ ఆనందానికి గురిచేసింది.పూర్వం సకల జీవులకు సహజ ప్రసవాలు జరిగేవి.అదే విధంగా మనుషులకూ సాధారణ ప్రసవాలు సహజంగా జరిగేవి.అయితే ఈ కాలంలో మన ఆహారపు అలవాట్లు, జీవన శైలిలో మార్పులు కారణంగా సాధారణ ప్రసవాల సంఖ్య తగ్గుముఖం పట్టినట్టు అనిపిస్తోంది. వైద్యుడిని నారాయణుడి రూపంగా భావించి, ప్రతి సమస్యకు ఆయనే పరిష్కారం అని నమ్ముతున్న పరిస్థితుల్లో, అలాంటి ఒక ఘటన మహబూబాబాద్ జిల్లాలోని బయ్యారం మండలంలో చోటుచేసుకుంది.కంబాల పల్లి కొత్తూరు గ్రామానికి చెందిన ఎమ్.సింధుజా పురిటి నొప్పులు రావడంతో 108 అంబులెన్సు కు కాల్ చేశారు.వెంటనే స్పంచించిన సిబ్బంది బాధితురాలిని వాహనలో ఎక్కించుకొని మార్గ మధ్యలో వెళ్తుండగా నొప్పులు రావడంతో నార్మల్ డెలివరీ చేశారు. డెలివరీ అనంతరం బాలింత మహిళను గంధంపల్లి పీహెచ్‌సీలో అడ్మిట్ చేశారు. ఈఎమ్ టి నవీన్, పైలట్ రాంబాబు పాల్గొన్నారు.

## నైన్ పాక పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**చిట్యాల, మార్చి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండలంలోని నైన్ పాక పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. బుధవారం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి కోడెపాక రఘుపతి గారు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఊర్మిళ, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ కైరున్నీసా హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి పరిశీలకులుగా ఎంపీపీఎస్ కొత్తపల్లి ప్రధానోపాధ్యాయులు బి నాగరాజు వ్యవహరించారు. ప్రధానోపాధ్యాయు లు గా వ్యవహరించిన ఎండీ సన మాట్లాడుతూ.. ఒకరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించడానికి గత 3 రోజుల నుండి కష్ట పడి తరగతి గదిలో పాఠం చెప్పడం చాలా భయం వేసిందని, రోజూ పాఠాలు చెప్పే ఉపాధ్యాయులు రోజు ఎంత కష్టపడతారు తెలిసిందని సనా అన్నారు. మిగతా విద్యార్థులు కూడా వారి వారి అనుభవాలు చెప్పడం జరిగింది. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాముకుంట్ల తిరుపతి మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షనతో చదివి, ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్యామ్ సుందర్, ఇక్రమోద్దీన్, సదానందం, అనిల్ గవస్కర్, హసీనా, రాజేష్ మరియు ఒక్కరోజు ఎంఈఓ గా రేపాల శ్రేయాన్షి ఉపాధ్యాయులుగా, సాత్విక్, తనుశ్రీ, అనుశ్రీ, హర్షవర్ధన్, శ్రీ తేజ, యువీన, చైత్ర, శార్వాణి, సోను, నిహారిక, వైష్ణవి, జనని, తదితరులు పాల్గొన్నారు. ఒక్కరోజు ఉపాధ్యాయునిఉపాధ్యాయులకు బహుమతులు అందజేయడం జరిగింది.

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

**టేక్మాల్, మార్చి 19 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** స్థానిక ఉన్నత పాఠశాల బొడ్మాట్ పల్లి లో బుధవారం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన భవన్ నాగేష్ విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు స్వప్న మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్ణయించబడుతుందన్నారు . విద్యార్థులు లక్ష్య సాధనకై ఎన్నో అవరోధాలను అధిగమించవలసి ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అమూల్యమైన సమయాన్ని సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేసిన భవన్ నాగేష్ కు పాఠశాల ఇన్చార్జి ఉపాధ్యాయురాలు స్వప్న. అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కోటంగరి యాదమ్మ. శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణ.. అశోక్. దశరథ్. లత. నాగరాణి తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్రానికి అభివృద్ధి కేవలం కాంగ్రెస్తోనే...

- మాజీ కౌన్సిలర్ తోట రాజేంద్ర ప్రసాద్...



**హుజురాబాద్,మార్చి19(పీసీడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి చేకూరుతుందని మాజీ కౌన్సిలర్ తోట రాజేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. ఇటీవల హుజురాబాద్ పట్టణంలో గల 30 వ వార్డులోని విద్యానగర్ లో నూతన సిసి రోడ్డుకు 10 లక్షల రూపాయల నిధులను మాజీ కౌన్సిలర్ తోట రాజేంద్రప్రసాద్ అభ్యర్థన మేరకు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఎస్డిఎఫ్ నిధుల నుండి 10 లక్షల రూపాయలను మంజూరు చేయించారు. ఈ నిధులతో రోడ్డును పెందోట సుధాకర్ ఇంటి నుండి పోరండ్ల సమ్మయ్య ప్లాటు వరకు నూతన సిసి రోడ్డు నిర్మించి పూర్తి చేశారు. మంగళవారం సిసి రోడ్డును కాంగ్రెస్ ఇంచార్జ్ వొడితల ప్రణవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం తో పాటు మాజీ కౌన్సిలర్ తోట రాజేంద్ర ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, ఏఈ సాంబరాజు, టౌన్ ప్లానింగ్ అధికారి అశ్విని గాంధీ, , వర్క్ ఇన్స్పెక్టర్ మోటపోతుల వినయ్, మండల అధ్యక్షుడు కిరణ్ లు సందర్శించి రోడ్డు నాణ్యతను గమనించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ తోట రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ... అడిగిన వెంటనే నా అభ్యర్థనను విని ఎస్డిఎఫ్ నిధులను మంజూరు చేయించిన ప్రణవ్ బాబుకి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలుపుతున్నానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇంకా మంచి పనులు జరగాలని, సిఎం రేవంత్ రెడ్డికి ప్రజల మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పు శ్రీనివాస్ పటేల్, రేణికుంట్ల సందీప్, ఎర్ర రమేష్, చిట్యాల రేవంత్, మంద బిక్షపతి ( కేఆర్ టైలర్), వార్డు ప్రజలు వంగల సతీష్ బాబు, సబ్బని శివాజీ, తాడూరి రామస్వామి, అక్కోజు కృష్ణ, పబ్బు ఐలయ్య, చిట్టి లక్ష్మారెడ్డి, కొమురవెల్లి సత్యనారాయణ, చందా జగదీశ్వర్, ముశం శ్రీనివాస్, యాంసాని శశిధర్, 30వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసరి మధుకర్ రావు, మాడిశెట్టి సమ్మయ్య, పోరండ్ల సమ్మయ్య తో పాటు వార్డు ప్రజలు, కాంట్రాక్టర్లు సంపత్, నవీన్, వార్డు మున్సిపల్ జవాన్ ప్రతాప రాజు, వార్డు ఆఫీసర్ రమేష్, మున్సిపల్ కార్మిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా రాష్ట్ర బడ్జెట్..

- ఈ బడ్జెట్‌ను చూసి ప్రతిపక్షాలకు మైండ్ బ్లాంక్ అవుతోంది .
- ఓర్వలేకే ప్రతిపక్షాల ఆరోపణలు.
- సుడా చైర్మెన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి.



**కరీంనగర్,మార్చ్19(పీసీడబ్ల్యూ న్యూస్):** ఓవైపు సంక్షేమం,మరోవైపు అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర బడ్జెట్ ఉందని శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. బడుగు బలహీన వర్గాలకు బడ్జెట్లో పెద్దపీట వేశామని తెలిపారు.ఎస్సీ,ఎస్టీ, బీసీ సంక్షేమానికి గతంలో ఎప్పుడూ లేనివిధంగా 70 వేల కోట్లను కేటాయించామని ఆయన అన్నారు. విద్య, వైద్య శాఖకు కూడా పెద్ద ఎత్తున నిధులు కేటాయించామని, రైతాంగానికి సముచిత స్థానం కల్పించామని తెలిపారు. ప్రతిపక్షాలకు విమర్శించడానికి అవకాశం లేకుండా బడ్జెట్ లో కేటాయింపులు ఉన్నాయని, వివిధ శాఖలకు కేటాయింపులను చూసి ప్రతిపక్షాలు ఓర్వలేక పోతున్నాయని నరేందర్ రెడ్డి మండిపడ్డారు. గతంలో బిఆర్ఎస్ కేటాయింపులకు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రజా పాలనలో కేటాయింపులకు సంక్షేమానికి చాలా వ్యత్యాసం ఉందని తెలిపారు.

## రాహుల్ గాంధీ మాటిచ్చాడు రేవంత్ రెడ్డి నిలబెట్టాడు

- ప్రజా ప్రభుత్వంలో నెరవేరిన ఏళ్ళ తరపు కళ





**సంగారెడ్డి జిల్లా ప్రతినిది,మార్చి 19(పిసిడబ్ల్యూ న్యూస్):** రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అధ్యక్షతన పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సారధ్యంలో బీసీలకు 42 శాతం రెజర్వేషన్ బిల్లు, ఎస్ సి వర్గీకరణ బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపినందున సంగారెడ్డి పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క రెజర్వేషన్ కమిటీ చైర్మన్ లు ఉత్తంకుమార్ రెడ్డి,పొన్నం ప్రభాకర్, దామోదర్ రాజనర్సింహ, శ్రీధర్ బాబు పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి బాణసంచా కాల్చి మిఠాయిలు పంచి సంబరాలు చేసుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన నిర్మలా జగ్గారెడ్డి. ఈ సందర్భంగా నిర్మల మాట్లాడుతూ ఇది చరిత్రలో సువర్ణ అక్షరాల తో లిఖించే రోజు అన్నారు బీసీ లు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా లబ్ది చెందుతారని అన్నారు మరియు ఎస్ సి వర్గీకరణ బిల్ పాస్ అయినందున చాలా సంవత్సరాలు కల నిరవేరిందని అన్నారు ఇచ్చిన మాట నిలబెట్టుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు స్వాతంత్రం వొచ్చిన తరవాత ఎన్ని ప్రభుత్వాలు వొచ్చిన చెయ్యని పని కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని ప్రజలు ఇది గమనించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయా చైర్మన్ తోపాజి అనంత కిషన్,పట్టణ అధ్యక్షుడు జార్జ్,కాంగ్రెస్ నాయకులు కూన సంతోష్ ,కిరణ్ గౌడ్ ,షఫీ,బబ్బు వెంకట్ రాజు,కసిని రాజు, చిత్తరి యాదగిరి,నర్సింలు, ప్రదీప్,నవాజ్, బండి నర్సింలు సతీష్ రెడ్డి, శ్రీశైలం, బాలు యాదవ్,వెంకట్ జింగా మైనారిటీ అదేక్షులు అరిఫ్, తహెర్ పాషా,కుతుబ్, జహీర్,కసిని విక్రాంత్ కిట్టు,తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల పెంపు, ఎస్సీ వర్గీకరణ బిల్లులు చారిత్రాత్మకం

- రాహుల్ గాంధీ హామీని నెరవేర్చిన సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం
- తెలంగాణ అసెంబ్లీలో చారిత్రాత్మక బిల్లుల ఆమోదంపై హర్షం వ్యక్తం చేసిన పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చి 19(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లులు ఏకగ్రీవంగా ఆమోదం పొందడం చారిత్రాత్మకమైన ఘట్టమని పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా పటాన్‌చెరులో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ, అన్ని వర్గాలకు సమన్యాయం జరిగేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ప్రజా పాలనను ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు. బీసీ సమాజానికి రాజకీయ, విద్య, ఉద్యోగ, ఆర్థిక రంగాలలో న్యాయం జరిగేలా బీసీ రిజర్వేషన్లు 42%కి పెంచడం, ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించడం ద్వారా యావత్ బహుజన సమాజానికి మేలుచేకూర్చిందన్నారు.ఇప్పటి వరకు బీసీ, ఎస్సీ వర్గాల హక్కులను కాపాడే దిశగా ఎటువంటి చర్యలు తీసుకోని ప్రభుత్వాలతో పోల్చినప్పుడే కాంగ్రెస్ పార్టీ తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయాలు ఎంత కీలకమో అర్థమవుతుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఈ చారిత్రాత్మక నిర్ణయాల్లో ప్రత్యేక పాత్ర పోషించారని, ఈ నిర్ణయాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తాయని, రాహుల్ గాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ మాటలు కాదు, చేతల్లో చూపే పార్టీ అని మరోసారి నిరూపించుకుందని తెలిపారు.ఈ చారిత్రాత్మక నిర్ణయాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు కాట శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు.

## భూటానీస్ సాంప్రదాయంలో తెలుగు మహిళామణులు



**భూటాన్, మార్చ్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రతి దేశానికి ప్రత్యేక ధార్మిక సాంస్కృతిక సాంప్రదాయం ఉంటుంది. అట్టి సంప్రదాయమే వారి విశిష్టతకు గుర్తింపుగా నిలుస్తుంది. గత నాల్గు రోజుల నుంచి తెలుగు భారతీయులు భూటాన్ దేశ పర్యటనలో ఉన్నారు. ఇక్కడి మహిళలు ధరించే వస్త్రధారణ చాలా అద్భుతంగా ఉంది. డ్రెస్ లోని పైన ఉండే టాప్ ను "టేగో", హాండ్స్ కప్స్ "ఓంజు", ప్యాంట్ ను "కీరా" ఇవన్నీ కల్సి మొత్తం "కీరా డ్రెస్" అంటారు. పురుషులు ధరించే దానిని "ఘో" అంటారు. అయితే ఇక్కడి పౌరులు ఎలాంటి డ్రెస్ వేయల్లో వాళ్ళ గురువు జాబ్ డ్రంగ్ జేవాంగ్ నాంగ్గెల్ గారు నిర్దేశించిన విషయం తెలుసుకున్నాం. ఈ డ్రెస్ –అప్ లో యూనిఫర్మిటీ /యూనిటీ ఉంది. దేశ ఉన్నత రాజుతో పాటు సామాన్య వ్యక్తిల మధ్య ఒకె రకమైన క్రమశిక్షణ స్పష్టంగా కనిపిస్తుంది. తమ స్వయం డ్రెస్ పట్ల వారికి అంగార్భటాలు అసల్కే లేవు. అయితే బుధవారం ఉదయం "పారో సిటీ"లో తెలుగు మహిళలు భూటాన్ స్త్రీల అద్భుతమైన "కీరా దుస్తుల"ను ధరించి భూటాన్ మహిళల వలే లీనమైయ్యారు. కీరా డ్రెస్ ధరించిన వారిలో డి.సుధాదేవి, మద్దెల శాలిని, అరుణ పరందాములు, భాగ్యశ్రీ, డి.శాంతమ్మ, బి. రేణుకా, గైడ్ కుమారి తాశీ వాంగ్మో, ప్రభాషిని, జి.అనిత, శ్రీమతి కాంబ్లే, మమత మాలజీ తదితర్లు ఉన్నారు. రోజంతా సిటీలోని రివర్ లెక్ (నది పరివాహం), నేషనల్ మ్యూజియం ఆఫ్ భూటాన్, రెన్ పుంగ్ డజాంగ్ ఫోర్ట్ (పురాతన రాజుల గృహం, పరిపాలన విభాగం) అయితే ప్రస్తుతం ఈ పోర్టును ప్రభుత్వం నూతన యువ బౌద్ధ భిక్షువుల శిక్షణ కేంద్రంగా ఉపయోగంలో ఉంచినట్లు నిర్వాహకులు తెల్పారు. ఇట్టి ప్రాంతాలను తమ బి.ఎస్.ఐ కార్యకర్తలు ఉత్సాహంగా సందర్శించారు.

## మనమెంతో మనకంతా అంటు మాట నిలబెట్టిన రేవంత్ రెడ్డి



**సదాశివపేట ప్రతినిధి, మార్చి 19(పిసిడబ్ల్యూ న్యూస్):** రాహుల్ గాంధీ ఇచ్చిన మాట మేరకు తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ,కుల గణన ఆధారంగా జనాభా లో దామాషా ప్రకారం, మనం ఎంతో మనకంత అన్నట్టుగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ 42 శాతానికి పెంచారు.ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా అసెంబ్లీలో తీర్మానం చేసిన చారిత్రక నిర్ణయం.ఈ శుభతరుణాన్ని పురస్కరించుకొని సదాశివపేట మండల, పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు సాయంత్రం నాలుగు గంటలకు, సదాశివపేట లక్ష్మీ కాంప్లెక్స్ పక్కన గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాహుల్ గాంధీకి పాలాభిషేక కార్యక్రమం నిర్వహించారు. ఈ అసెంబ్లీ సమావేశాలలో బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతూ, అలాగే ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్మానం చేసి ఆమోదం తెలిపినందుకు రాహుల్ గాంధీకి అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సదాశివపేట పట్టణ మరియు మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో పాలాభిషేక కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్ధన్న,మాజీ వైస్ చైర్మన్ పిల్లోడు విశ్వనాథం, కౌన్సిలర్ నాగరాజు,శంకర్ గౌడ్ ,రాయపాడు రమేష్, మైనారిటీ అధ్యక్షుడు చోటు బాయ్, సాబెర్ ,అనీస్, ఖలీల్, హాజీ, ఒగ్గు శ్రీనివాస్, ప్రభు,నవీన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శివకుమార్, మధుకర్ రెడ్డి యూసుఫ్,మాజీ సర్పంచ్ గంగన్న, ఎండి వజీద్, వీరన్న, తుకారామ్ తదితర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పెన్షన్ పెంపు కోసం బడ్జెట్లో నిధులేందుకు కేటాయించలేదు రేవంత్ ....?

● 2025-26 రాష్ట్ర బడ్జెట్లో వికలాంగులకు మొండి చెయ్యి ● బడ్జెట్ సవరించి 5శాతం నిధులు కేటాయించాలి ● NPRD ఆధ్వర్యంలో హైదారాబాద్ ఆర్ టి సి క్రాస్ రోడ్లో బడ్జెట్ పత్రాల దగ్ధం ● రేపు రాష్ట్ర వ్యాప్తంగా బడ్జెట్ పత్రాల దగ్ధం




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చి 19(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం 2025-26 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ లో వికలాంగుల సంక్షేమనికి నిధులు కేటాయించడంలో నిర్లక్ష్యనికి నిరసనగా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ రోజు ఆర్ టి సి క్రాస్ రోడ్లో బడ్జెట్ పత్రాలను దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె వెంకట్, యం అడివయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరంలో చేసిన అన్యాయాన్నే 2025-26 బడ్జెట్లో చేసిందని విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2,26,982 కోట్ల రెవెన్యూ వ్యయం బడ్జెట్లో 2016 RPD చట్టం ప్రకారం బడ్జెట్లో 5శాతం అంటే 11,349.1కోట్ల నిధులు కేటాయించాలని అన్నారు.కానీ రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో వికలాంగుల అభివృద్ధి, సంక్షేమనికి పైసా కూడా కేటాయించలేదని అన్నారు.స్త్రీ, శిశు సంక్షేమ శాఖలో అంతర్భాగంగా వికలాంగుల సంక్షేమ శాఖ చూపి నిధులు కేటాయించడం లేదు. ఇతర రంఘాలకు నిధులు కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వం 12 శాతం జనాభా ఉన్న వికలాంగుల సంక్షేమానికి నిధులేందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఆసరా పెన్షన్స్ పెంచుతామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ బడ్జెట్లో పెన్షన్ పెంపు కోసం ఎందుకు నిధులు కేటాయించలేదని ప్రశ్నించారు.పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖకు 31,605 కోట్లు కేటాయించారాని, ఇందులోనే ఆసరా పెన్షన్స్ బడ్జెట్ ఉండడం అంటే రాబోయే రోజుల్లో ఆసరా పెన్షన్స్ లబ్ధిదారులకు కష్టాలు తప్పవని అన్నారు.ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగంలో 151 అంశాలను ప్రస్థావించారాని అందులో వికలాంగులకు సంబందించిన ఒక్క అంశం కూడా లేదన్నారు. వికలాంగులకు స్వయం ఉపాధి రుణాలు, వివాహ ప్రోత్సాహకం,సహాయ పరికరాల కోసం నిధులు కేటాయించకుండా వికలాంగులకు ఏవిదంగా న్యాయం జరుగుతుందని ప్రశ్నించారు.నిధుల కొరత వలన వికలాంగుల కార్పొరేషన్ నిర్వీర్యం అయ్యే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ను సవరించి ప్రత్యేకంగా వికలాంగుల సంక్షేమానికి బడ్జెట్ కేటాయించాలని, ఆసరా పెన్షన్స్ పెంపు కు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో NPRD రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె వెంకట్, ఎమ్ అడివయ్య,కమిటీ సభ్యులు కె చంద్రమోహన్, జె మల్లేష్, సుల్తాన్ రమేష్, నాయకులు జానీ, రాజు, శివకుమార్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోచంపల్లి ఫౌండేషన్, ఏపీఎల్ హెల్త్ కేర్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ






**హనుమకొండ, మార్చి 19(పిసిడబ్ల్యూ న్యూస్):** పోచంపల్లి ఫౌండేషన్, ఏపీఎల్ హెల్త్ కేర్ వారి ఆర్థిక సాయం తో సెంటర్ ఫర్ అర్బన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ వారి నిర్వహణలో మహిళలకు గతంలో ఉచిత శిక్షణ ఇచ్చిన నేపథ్యంలో.. వారికి బాల సముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయం బుధవారం రోజున ఉచితంగా కుట్టు మిషన్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై కుట్టు మిషన్లు 378 మంది లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ... మహిళల అభ్యున్నతి కోసం, ఆర్థికాభివృద్ధి కోసం కుట్టు మిషన్లను అందజేయడం జరుగుతోందని అన్నారు. పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందించడం జరుగుతోందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాద్ తర్వాత వరంగల్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసింది, కేసీఆర్ వరంగల్ కి టెక్స్ టైల్స్ పార్కును తీసుకొచ్చారు మహిళలకు ఉద్యోగ , ఉపాధి అవకాశాలు కల్పించడానికి నగరంలో కమ్యూనిటీ హాల్స్ నిర్మించడం జరిగింది. ఎన్నికలకు ముందు కుట్టు మిషన్లను పంపిణీ చేయాలని అనుకున్నాం. కానీ ఇప్పుడు పంపిణీ చేస్తున్నామన్నారు. మహిళలకు బి ఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటాం.... ఆపదలో ఆదుకుంటాం. వచ్చే నెల 27వ తేదీన జరిగే బి ఆర్ ఎస్ సభకు అధిక సంఖ్యలో పాల్గొని విజయంతం చేయాలని, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. 45 రోజుల పాటు మహిళలకు ఉచితంగా భోజనం పెట్టిన ట్రైనింగ్ ఇచ్చాం. ఒకరి మీద ఆధారపడకుండా మహిళలు వారి కాళ్ల మీద వారు మీద నిలబడాలి. అధికారంలో లేకున్నా ఇచ్చిన మాట ప్రకారం ఉచితంగా కుట్టు మిషన్లు అందిస్తున్నాం. ఈ సర్టిఫికెట్స్ తో టెక్స్ టైల్ పార్క్ లో ఉద్యోగాలు పొందవచ్చు. ఇప్పటి వరకు 6వేల మందికి కుట్టు మిషన్లు అందించాం.. రానున్న రోజుల్లో మరో 3వేల కుట్టు మిషన్లు అందిస్తాం. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇస్తామన్న ఏ ఒక్క పథకానికి బడ్జెట్ లో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ...బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళల అభివృద్ధికి, సంక్షేమానికి పెద్దపీట వేయడం జరిగిందని అన్నారు. ఈ కుట్టు మిషన్లను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. టెక్స్ టైల్ పార్క్ ను కాంగ్రెస్ పార్టీ విస్మరించిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ది ప్రజా పాలన బడ్జెట్...

- అన్ని రంగాల వారికి పెద్దపీట వేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం
- అంకెల్లో కాదు చేతల్లో చేసి చూపెడతాం
- రైతులకు గ్రామాల అభివృద్ధికి విద్య రంగానికి అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా బడ్జెట్ ఉంది
- మంచి బడ్జెట్ ప్రవేశపెట్టినందుకు ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలి
- సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్



**సిద్ధిపేట,మార్చ్19(పీసీడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025 బడ్జెట్ ప్రజా పాలన బడ్జెట్ గా ఉందని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్ధిపేటలో ఆయన మాట్లాడుతూ బుధవారం హైదరాబాదులోని అసెంబ్లీలో ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క బడ్జెట్ ప్రవేశపెట్టినందుకు ధన్యవాదాలు తెలిపారు. రైతులకు విద్యకు గ్రామాల అభివృద్ధికి శిశు సంక్షేమం అన్ని వర్గాల వారికి పెద్దపీట వేశారు అని అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లాగా అంకెల్లో గారడి చేయడమే తప్ప రాష్ట్ర ప్రజలకు ఒరిగింది ఏమీ లేదు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంకెల్లో కాకుండా చేతల్లో చేసి చూపిస్తుందని అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లాగా బడ్జెట్ ప్రవేశపెట్టినట్లే పెట్టి రాష్ట్రాన్ని అప్పుల కుంపటిగా మార్చబోమని అన్నారు. కెసిఆర్ చేసిన అప్పులను చెల్లిస్తూ రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజలందరూ రుణపడి ఉండాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యంతో ముందుకు వెళ్తున్నారని ఆయనకు ప్రజలు ఆశీర్వాదం అందజేయాలని అన్నారు. మరో పదేళ్లపాటు కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటే రాష్ట్రంలోనే అన్ని వర్గాల వారికి సమ న్యాయం జరుగుతుంది అని అన్నారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో.. సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రులకు పాలాభిషేకం

● బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ పట్ల కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు





**హనుమకొండ, మార్చి 19(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బీసీ రిజర్వేషన్ 42% చట్టబద్ధత కల్పించి తెలంగాణ బీసీ లకు న్యాయం జరిగేలా కృషి చేసినందుకు, ఎన్నో ఏళ్ళ సుదీర్ఘ పోరాటమైన ఎస్సీ వర్గాలకు అసెంబ్లీలో ఆమోదం తెలిపిన సందర్భంగా హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశానుసారం హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చిత్ర పటానికి జిల్లా ఎస్,సి,. డిపార్టుమెంటు చైర్మన్ డాక్టర్ రామకృష్ణ, జిల్లా ఒబిసి డిపార్టుమెంటు చైర్మన్ బొమ్మతి విక్రం ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా బొమ్మతి విక్రం మాట్లాడుతూ.. పకడ్బందీగా కుల గణన పూర్తి చేసి బీసీ జనాభా లెక్క పక్కాగా తేల్చి విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో బీసీ కులాలకు 42% రిజర్వేషన్లు కల్పించి ఆ కోటాకు చట్టబద్ధత కల్పిస్తూ౹%౦% రాష్ట్ర శాసన సభలో బిల్లును ఆమోదించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా ఎస్. సి డిపార్టుమెంటు చైర్మన్ డాక్టర్ పి రామకృష్ణ మాట్లడుతూ .. 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించినందుకు గాను ఎన్నో ఏళ్ల నుంచి బీసీలు కులగనన విషయంలో మదన పడుతున్న సమయంలో బీసీ బిల్లును ప్రవేశపెట్టినందుకు 42% రిజర్వేషన్ కల్పించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకి కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ మరియు ఎస్సీ వర్గీకరణ లో ప్రత్యక్షమైన చొరవ చూపినందుకు మంత్రి దామోదర్ రాజనర్సింహ కి మరియు స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కి ప్రత్యేకమైన కృతజ్ఞతలు. గతంలోనూ కడియం శ్రీహరి గారు ప్రత్యేమైన కీలకపాత్ర పోషించారు అదే తరహాలో ఇప్పుడు కూడా వారు కీలక పాత్ర పోషించి ఎస్సీ వర్గీకరణ అయ్యేంతవరకు అహర్నిశలు శ్రమించినందుకు వారికి ఎస్సీ సామాజిక వర్గం తరపున ప్రత్యేఖ్యమైన కృతజ్ఞతలు తెలియజేశారు. సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డికి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ ,కి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ తోట వెంకన్న కార్పొరేట్ పోతుల శ్రీమాన్, బీసీ సెల్ అధ్యక్షులు విక్రం జిల్లా మహిళా అధ్యక్షురాలు బంక సరళ, జిల్లా నాయకులు వల్లాల జగన్ గౌడ్, జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ ఉపాధ్యక్షులు రణధీర్, భాస్కర్, వినయ్ కుమార్, ఎర్ర మహేందర్, కిరణ్, మేరీ, సుకన్య, తాళ్ల పెల్లి సుధాకర్, ఈర మహేందర్,గొర్రె మహేందర్, జయరాం,సుజాత, సుగుణ, ఝాన్సీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేద ప్రజల కష్టాలు తీర్చేలా ఈ బడ్జెట్ లేదు..

● మైనార్టీ సంక్షేమం ఆచరణలో అమలు చేయాలి..

● ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్...



**కరీంనగర్, మార్చ్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ పై ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు గులాం అహ్మద్ తన అభిప్రాయాన్ని తెలియజేశారు, 2025 -2026 సంవత్సర రాష్ట్ర బడ్జెట్ పేద ప్రజల కష్టాలు తీర్చేలా కనిపించడం లేదు.. ప్రతి రంగానికి ప్రతి వర్గానికి ఇబ్బందిగా ఉంది.6 గ్యారంటీలతోపాటు ఎన్నికల హామీల అమలు ఆచరణలో సాధ్యం కాని పరిస్థితి నెలకొంది. పేద ప్రజల కష్టాలు పైన ధ్యాస లేకుండా ఆటో డ్రైవర్ నుంచి మొదలుకొని అన్నదాత దాకా అందరికీ భారంగా ఈబడ్జెట్ నిరాశ జనకంగా ఉంది. ఆకాశం నుంచి పాతాళానికి బడ్జెట్ పడిపోయింది. మహిళలు, వృద్ధులకు, యువ, విద్యా రంగాలపై ఇచ్చిన హామీల పైన బడ్జెట్ లో శీతకన్ను ప్రదర్శనలా మారింది. మైనారిటీ సంక్షేమం కేవలం గత టిఆర్ఎస్ పార్టీ హయాంలో ఈ కాంగ్రెస్ పార్టీ పాలనలో కేవలం కాగితాల్లోనే వేలకోట్ల బడ్జెట్ గా మిగిలిపోతుంది. ఆచరణలో అమలు చేసినప్పుడే ప్రభుత్వానికి సార్థకత వచ్చినట్లు అర్థం అని అన్నారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**తొర్రూరు ప్రతినిధి, ఫిబ్రవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని కూరగాయల మార్కెట్ ప్రాంతంలో జాతీయ రహదారిపై ఉన్న గాంధీ విగ్రహం ముందు బుధవారంసీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు.తెలంగాణ అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్,ఎస్సీ వర్గీకరణ బిల్లులను ఆమోదించి,రాష్ట్రంలో నిరుద్యోగ యువతి యువకులకు శిక్షణ ఇచ్చి ఆర్థికంగా రుణ సదుపాయం కల్పించి వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి రాజీవ్ యువవికాస్ పథకం తెచ్చినందు హర్షం వ్యక్తం చేస్తూ పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ల ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్ ల ఆధ్వర్యంలో తొర్రూరు డివిజన్ కేంద్రంలోని గాంధీ సెంటర్ లో బుధవారం కాంగ్రెస్ శ్రేణులు సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క,బిసీ మంత్రి పొన్నం ప్రభాకర్,పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్‌తోనే బడుగు,బలహీన వర్గాలకు అన్ని విధాలు అని న్యాయం జరుగుతుందన్నారు. సామాజిక న్యాయాన్ని కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేస్తుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కే దక్కిందన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి ల సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, పెదగాని సోమయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లు మంగళపల్లి రామచంద్రయ్య, జీనుగా సురేందర్ రెడ్డి,మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షురాలు పింగిలి ఉష,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మహేష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు గంజి దేవేందర్ రెడ్డి, తాళ్లపల్లి బిక్షం గౌడ్, బచ్చలి లక్ష్మణ్, వెంకన్న యాదవ్, దొంగరి శంకర్, వెన్నెం సోమిరెడ్డి, ఇమ్మడి శ్రీనివాస్, ముదసాని సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# భక్తులారా ఈ అదృష్టాన్ని మీ సొంతం చేసుకోండి

- ఎంత అదృష్టం మీ ఇంటికి కార్గో సర్వీస్ వస్తుందంటే... - నేడే బుక్ చేసుకోండి రాములవారి కళ్యాణ తలంబ్రాలను...




**తొర్రూరు ప్రతినిధి,మార్చి 19(పీసీడబ్ల్యూ న్యూస్):** చూచు వారికి చూడముచ్చట పుణ్య పురుషులకు ధన్య భాగ్య మాట అంటూ కళ్యాణం రోజు ఇదే పాటను ఆలకిస్తూ ఉంటాం. భద్రా చల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవ కోటి గోటి ముత్యాల కళ్యాణ తలంబ్రాలు తొర్రూరు డిపో మేనేజర్ పద్మావతి ద్వారా బుధవారంరోజు తలంబ్రా ల బుకింగ్ బుకింగ్ ప్రారంభించారు . పవిత్రమైన కళ్యాణ మహోత్సవ తలంబ్రాలు మీ ఇంటి వద్దకే కార్గో సర్వీస్ ద్వారా అందిం చబడును. అదృష్టవంతుడు ఎవరు వారు 91542 98766 ఫోన్‌కి ఫోన్ చేసి బుక్ చేసుకోండి లేదా సంప్రదించగలరు.

# న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మనోవికాస్ మేధో వికలాంగుల పాఠశాల, వృత్తి విద్యా కేంద్రం సందర్శన

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి మార్చి 19(పీ సీ డబ్ల్యు న్యూస్):** సీనియర్ సివిల్ జడ్జ్ మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే వెంకటేష్ గారి ఆధ్వర్యంలో పట్టణం లోని మనోవికాస్ మేధో వికలాంగుల పాఠశాల మరియు వృత్తి విద్యా కేంద్రం ను సందర్శించారు పాఠశాల లో కల్పిస్తున్న సౌకర్యాల గురించి తనిఖీలు నిర్వహించారు, విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు ఎలాంటి న్యాయపరమైన లేదా న్యాయ సేవ అవసరమైన సంప్రదించవలసిందిగా నిర్వాహకులను ఆదేశించారు, ఇట్టి కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి కే వెంకటేష్ గారితో పాటు పాఠశాల ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు



### నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశానికి మార్చి 23న కేటీఆర్, హరీష్ రావు రాక..



**కరీంనగర్,మార్చ్19(పీసీడబ్ల్యూ న్యూస్):** ఈనెల 23వ తేదీన కరీంనగర్ లో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటన నేపథ్యంలో కరీంనగర్ నియోజకవర్గంలోని ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని మాజీ మంత్రి కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్, అధ్యక్షతన వారి కాంపు కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కరీంనగర్ కు ఈనెల 23వ తేదీన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మరియు మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఈ సమావేశానికి హాజరుకానున్నారని, ఇదే సమావేశంలో ఏప్రిల్ 27వ తేదీన బిఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలకు వారు హాజరై దిశా నిర్దేశం చేస్తారని తెలిపారు. కావున నియోజకవర్గంలోని కార్యకర్తలు అందరూ ఈ సమావేశానికి హాజరై విజయవంతం చేయాల్సిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా శాఖ అధ్యక్షులు జివి రామకృష్ణారావు మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు బిఆర్ఎస్ పార్టీ నగర శాఖ అధ్యక్షులు చల్ల హరి శంకర్, మరియు కరీంనగర్ మండల పార్టీ అధ్యక్షులు శ్యాంసుందర్ రెడ్డి, కొత్తపల్లి మండల శాఖ అధ్యక్షులు కాసరపు శ్రీనివాస్ గౌడ్, కొత్తపెల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ రుద్రరాజు, జిల్లా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రెడ్డవేణి మధు మరియు పలువురు మాజీ కార్పొరేటర్లు, మాజీ సర్పంచ్లు,మాజీ ఎంపీటీసీలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ ఇంచార్జ్ లు, బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రసమయి బహిరంగ చర్చ సవాల్‌ను స్వీకరించి తరలి వచ్చిన కాంగ్రెస్ శ్రేణులు...

**మానకొండూర్,మార్చ్19(పీసీడబ్ల్యూ న్యూస్):** మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణపై గత పదిరోజులుగా చేస్తున్న అవాస్తవ ఆరోపణలకు ఆధారాలు చూపించేందుకు, బహిరంగ చర్చకు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ని ఆహ్వానించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బుధవారం బెజ్జంకి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహాన్ని వేదికగా ఎంచుకున్నాయి.కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు మానకొండూర్ నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి పార్టీ శ్రేణులు భారీగా బెజ్జంకి మండల కేంద్రానికి తరలి వచ్చాయి. మండల కేంద్రానికి వెళ్లే అన్ని దారులు వాహనాలు, బైకులతో కిక్కిరిసిపోయాయి. పోలీసులు రేణికుంట, గుండ్లపల్లి టోల్ ప్లాజా వద్ద, బెజ్జంకి, గన్నేరువరం మండలాల నుంచి కార్యకర్తల రాకను అడ్డుకునేందుకు చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు.**అడ్డదారుల్లో గమ్యం చేరిక...**అడుగడుగునా ఆంక్షలు ఉన్నప్పటికీ, కాంగ్రెస్ కార్యకర్తలు అడ్డదారుల్లో బెజ్జంకి మండల కేంద్రానికి చేరుకున్నారు. రేణికుంట నుంచి నేదునూరు, గుండ్లపల్లి, హనుమాన్ టెంపుల్, గునుకుల కొండాపూర్, తోటపల్లి, వీరాపూర్, లక్ష్మీపూర్ మీదుగా వచ్చిన వారు బెజ్జంకికి చేరుకున్నారు. వీరాపూర్ నుంచి దాచారం మీదుగా, గునుకుల కొండాపూర్ నుంచి చీమలకొండపల్లి, లక్ష్మీపూర్, బేగంపేట్ మీదుగా చేరుకున్నారు. **కొనసాగిన అరెస్టులు...**ఒకవైపు పోలీసులు కార్యకర్తలను వెళ్లకుండా అడ్డుపడుతూనే, మరోవైపు పార్టీ ముఖ్యనాయకులను అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. టోల్ ప్లాజా వద్ద కాంగ్రెస్ నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, మాచర్ల అంజయ్యలను చెక్‌పోస్టుల వద్ద అరెస్ట్ చేసి చిగురుమామిడి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అలాగే, వివిధ మండలాలకు చెందిన నాయకులను కూడా పోలీసులు వాహనాల్లోకి ఎక్కించి స్టేషన్లకు తీసుకెళ్లారు. అయినప్పటికీ, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వెనకడుగు వేయకుండా ముందుకు సాగాయి.**అంబేద్కర్ విగ్రహానికి నేతల నివాళి...**



బెజ్జంకి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు ఒగ్గు దామోదర్, ముక్కిస రత్నాకర్ రెడ్డి, ముస్కు ఉపేందర్ రెడ్డి, మోరపల్లి రమణారెడ్డి, బి. రాఘవరెడ్డి, పులి కృష్ణ, డాక్టర్ పోతిరెడ్డి రాజశేఖర్, పసుల వెంకటి, కొమ్మెర రవీందర్ రెడ్డి తదితరులు కార్యకర్తలతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీసీ, ఎస్సీ వర్గీకరణ చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు. **చర్చావేదిక..** బెజ్జంకి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో పార్టీ సీనియర్ నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, ఒగ్గు దామోదర్, సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో చర్చా వేదిక ఏర్పాటు చేశారు.**సర్వం సిద్ధం...** రసమయి బాలకిషన్‌తో జరిగే చర్చా కార్యక్రమంలో C.M.R.F, L.O.Cలపై ఆరోపణలకు – తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి గుండారం ప్రాంతంలో నీటి కొరత, రైతుల సమస్యలపై – బెజ్జంకి మండల అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే ఫార్మ్ హౌస్‌లో అక్రమంగా నిర్మించిన కాలువ పనులపై – కోండూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి గుండ్లపల్లి – పొత్తూరు మధ్య డబుల్ రోడ్డు పనులపై – గన్నేరువరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి ఇల్లంతకుంట మండలంలో రసమయి ఆరోపణలకు – భూపల్లి రాఘవరెడ్డి రసమయి బాలకిషన్ సంధించే ప్రశ్నలకు



జవాబు చెప్పేందుకు – శంకరపట్నం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్ పాత్రికేయుల సందేహాలను నివృత్తి చేసేందుకు – కాంగ్రెస్ నాయకులు పసుల వెంకటి, ఊట్కూరి వెంకటరమణ రెడ్డి సిద్ధంగా ఉన్నారు. అయితే, నిర్ణీత గడువు దాటినా రసమయి రాకపోవడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రసమయి ఫార్మ్ హౌస్ ముట్టడికి ప్రయత్నించారు. అందులో భాగంగా కొంత మంది పరుగులు తీస్తుండగా, పోలీసులు వెంట పడి పట్టుకున్నారు. **ఎమ్మెల్యే ఆదేశంతో ముట్టడి విరమణ...** ఈ క్రమంలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఉన్న ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకి పోలీసులు విషయం తెలియజేయగా,సభ నుంచి బయటకు వచ్చి, "రసమయి ఫార్మ్ హౌస్ ముట్టడి కార్యక్రమాన్ని వెంటనే విరమించాలి, పూర్తిస్థాయిలో పోలీసులకు సహకరించాలి" అని ఆదేశించారు. దీంతో, ముట్టడి కార్యక్రమాన్ని విరమించారు.**ఐక్యతను చాటిన పార్టీ శ్రేణులు...** కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి పెద్ద సంఖ్యలో బెజ్జంకికి చేరుకోవడం ద్వారా పార్టీ ఐక్యతను చాటుకున్నారు. పోలీసుల అరెస్టులు, ఆటంకాలను అధిగమించి రావడం కార్యకర్తల నూతనోత్సాహాన్ని పెంచడమే కాకుండా, ఆగ్రహావేశాన్ని కూడా పెంచిందని పార్టీ వర్గీయులు పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే చౌకబారు విమర్శలు మానుకోకపోతే ఏప్రిల్ 14న ఫార్మ్ హౌస్ ముట్టడి జరుగుతుందని హెచ్చరించారు.

# నంబూద్రిపాద్, మల్లు స్వరాజ్యంల వర్ధంతి

**కాప్రా, మార్చి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఐద్వా ఆధ్వర్యంలో 19/ 3/ 2025 ఉదయం 11 గంటలకు కమలానగర్ ఆఫీసులో సుప్రసిద్ధ కమ్యూనిస్టు యోధుడు ఈఎంఎస్ నంబూద్రిపాద్, తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యంల వర్ధంతి సందర్భంగా నివాళి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం గారి చిత్రపటానికి ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వినోద, స్ఫూర్తి గ్రూప్ నాయకురాలు శారద పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రముఖ కమ్యూనిస్టు యోధులు ఈ ఎం ఎస్ నంబూద్రిపాద్ చిత్రపటానికి సీనియర్ నాయకులు శ్రీమన్నారాయణ, వి బి ఆచార్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. వినోద మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం గారు అతిపిన్న వయసులోనే నిజాం సర్కార్ కు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్నారు. అని చెప్పారు. భూస్వామ్య కుటుంబంలో జన్మించినప్పటికీ పేదల పక్షాన నిలబడి భూస్వాములు, దేశముఖులు, నిజాం సర్కార్లకు వ్యతిరేకంగా బంధూకులు చేతపట్టి పోరాడినటువంటి ధీర విప్లవ యోధురాలు మల్లు స్వరాజ్యం గారని చెప్పారు. తెలంగాణ సాయుధ పోరాటం జరుగుతున్న కాలంలోనే,ఆంధ్ర కోస్తా ప్రాంతాలలో ప్రజలను చైతన్యపరిచి పోరాటానికి మద్దతు ఇప్పించేందు కొరకు అనేక సభలను నిర్వహించి ప్రజలను ఎంతో ఉత్సాహపరిచారని చెప్పారు. ఈ పోరాటకాలంలోనే లక్షలాది ఎకరాల భూమిని పేదలకు పంచి ఇవ్వటం జరిగిందని అదంతా




తెలంగాణ సాయుధ పోరాట విజయమని అందులో మల్లు స్వరాజ్యం గారు ప్రధాన భూమిక నిర్వహించటం ఎంతో గర్వకారణం అని చెప్పారు. ఆ తర్వాత కాలంలో రెండు పర్యాయాలు అసెంబ్లీకి ఎన్నుకోబడి ఎన్నో ప్రజా పోరాటాలకు వెన్నుదన్నుగా నిలిచారని చెప్పారు. వారు ఒక పోరాట స్ఫూర్తి అని జీవితాంతం ప్రజా పోరాటంలోని జీవించాలని చెప్పారు. శ్రీమన్నారాయణ మాట్లాడుతూ ఈ ఎం ఎస్ నంబూద్రిపాద్ ఉన్నత కుటుంబంలో జన్మించినప్పటికీ స్వాతంత్ర పోరాటంలో పాల్గొని కాంగ్రెస్లో క్రియాశీలకంగా వ్యవహరించారని చెప్పారు. ఆ తర్వాత కాలంలో సుందరయ్య గారి ప్రేరణతో కమ్యూనిస్టుగా మారారని చెప్పారు. మార్క్సిజాన్ని కేరళకు అన్వయించి పోరాట రూపాలను రూపొందించాలని చెప్పారు. ఆయన అనేక పుస్తకాలను చదవటమే కాకుండా ప్రజా ఉద్యమాలలో మమేకమయ్యారు. స్వాతంత్రానంతరం 1957 లోని మొట్టమొదటి ఎన్నికల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఘనత వారికే దక్కింది. భూ సంస్కరణలు గట్టిగా అమలుపరిచి పేదలకు ఎంతో మేలు చేశారని అటు విద్య ఇటు వైద్యం రెండిటిని ప్రజలకు దగ్గరగా తీసుకొచ్చారు అని చెప్పారు. అయినప్పటికీ ఆనాటి పాలకులు ప్రభుత్వాన్ని పడవేసినప్పటికీ తర్వాత కాలంలో కమ్యూనిస్టు పార్టీ బలమైన పునాదులు కలగటానికి దోద పడిందని చెప్పారు. పార్టీ చీలినప్పుడు సిపిఎం పక్షాన నిలబడి మొట్టమొదటి నవరత్నాలు 9 మంది పొలిట్ బ్యూరో సభ్యులలో ఒకరిగా ఉన్నారని చెప్పారు.వారు అనేక పుస్తకాలు రాశారని వాటిని అధ్యయనం చేసి ఆచరణలో పెట్టడం ద్వారానే వారికి నిజమైన నివాళి అని చెప్పారు. ఈ సందర్భంగా పోరాట యోధురాలు సీనియర్ ఐద్వా నాయకురాలు మన్మోహని మల్లు స్వరాజ్యం జీవితంపై రాసి పంపించిన పలుకులను వారి కుమార్తె శారద గారు చదివి వినిపించారు. గద్దల నరసింహారావు మాట్లాడుతూ ఇద్దరు గొప్ప యోధులు చేసిన పోరాటాలు వారిచ్చిన పోరాట స్ఫూర్తిని మనం తీసుకొని పోరాట స్ఫూర్తితో ముందుకు పోవాలని చెప్పారు. అనంతరం సభికులందరూ పోరాటయోధుల చిత్రపటాలకు పూలను వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జయరాజ్, ఎం భాస్కర్ రావు, శారద, గౌస్య, అంజలి,శోభ, శ్రీనివాసరావు, వి బి ఆచార్యులు, వెంకటేశ్వరరావు, యాదగిరి రావు, గద్దల నరసింహారావు, శ్రీమన్నారాయణ, ప్రమీల, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కృషితోనే ఎస్సీ వర్గీకరణకు ఆమోదం...

### • రేవంత్‌ను అభినందించిన ఎస్సీ ఎమ్మెల్యేలు

**హైదరాబాద్,మార్చి19 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం నేపథ్యంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ కమిటీ హాల్‌లో ఎస్సీ నాయకులు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డితో సమావేశమయ్యారు. ఎస్సీ వర్గీకరణ అమలుకు కృషి చేసినందుకు సీఎంకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ రాష్ట్రంలోని దళితుల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి నూతన దిశను చూపనుందని అభిప్రాయపడ్డారు. గతంలో ఎన్నోసార్లు ఈ సమస్యపై చర్చించినప్పటికీ, ఎప్పటికీ సాధ్యపడని పని ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి పాలనలో కార్యరూపం దాల్చడం గొప్ప ముందడుగని ఆయన పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం పొందడం ద్వారా కాంగ్రెస్ పార్టీ దళితుల పక్షపాతి అని మరోసారి రుజువైందన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి దళితులకు కాంగ్రెస్ పార్టీ అండగా





ఉంటోందని అన్నారు. పార్టీలో, ప్రభుత్వంలో ఎస్సీలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నో అవకాశాలు ఇచ్చిందని తెలిపారు. బాబూ జగ్జీవన్ రామ్‌కు కేంద్రంలో వివిధ శాఖల బాధ్యతలను అప్పగించి గౌరవించిందని పేర్కొన్నారు. దేశంలోనే తొలిసారిగా ఎస్సీ వ్యక్తి దామోదరం సంజీవయ్యను ముఖ్యమంత్రిగా చేసిన ఘనత కూడా కాంగ్రెస్ కే దక్కుతుందన్నారు. **వర్గీకరణ వెనుక ప్రభుత్వ సంకల్పం..** దశాబ్దాలుగా కొనసాగుతున్న ఎస్సీ వర్గీకరణ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు ప్రభుత్వం ముందుకు రావడం అభినందనీయమని ఎమ్మెల్యే కవ్వంపల్లి అన్నారు. దళితుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ ప్రభుత్వం సరికొత్త పాలనా దృక్పథాన్ని అవలంబిస్తోందన్నారు. సమాజంలో సామాన్య దళితుడి అభివృద్ధికి ఇది పెద్ద మైలురాయి అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.దళిత హక్కుల కోసం గతంలో జరిగిన అనేక ఉద్యమాలకు సజీవ సాక్ష్యంగా ఈ ప్రభుత్వం నిలుస్తుందన్నారు.ఈ సమావేశంలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, నీటి పారుదలశాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్,ఎమ్మెల్యే కడియం శ్రీహరితో పాటు పలువురు ఎమ్మెల్యేలు, దళిత నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం

**హనుమకొండ, మార్చి 19(పిసిడబ్ల్యూ న్యూస్):** అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా.. వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదం జరిగిన సందర్భంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ పాలాభిషేకం చేసే సంబరాలు జరుపుకున్నారు.ఎస్సీల వర్గీకరణ విజయం మాదిగ అమరవీరులది మాదిగ జాతి కోసం తన జీవితాన్ని త్యాగం చేసి పోరాటాన్ని ముందుకు నడిపిన మాదిగ జాతి నాయకుడు మంద కృష్ణ మాదిగదని ఎంఎస్పీ జాతీయ నేతలు మందకుమార్ మాదిగ, వేల్పుల సూరన్న కాపు అన్నారు. మంగళవారం ఎస్సీల వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందిన సందర్భాన్ని పురస్కరించుకొని, బుధవారం అంబేద్కర్ కూడలిలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ అధ్యక్షతన జరిగిన విజయోత్సవాల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంఎస్పీ జాతీయ నేతలు మంద కుమార్ మాదిగ వేల్పుల సూరన్న కాపు లు మాట్లాడుతూ.. 1994 లో ఎస్సీల వర్గీకరణ కోసం రిజర్వేషన్లలో జనాభా దామాషా ప్రకారం మాదిగలకు రావాల్సిన రిజర్వేషన్ వాటా కోసం మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఏర్పాటైన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో మాదిగలు చేస్తున్న పోరాటంలో పొన్నాల సురేందర్ మాదిగ నుండి మొదలుకుంటే భారతి మాదిగ వరకు ఎంతోమంది మాదిగ బిడ్డలు వర్గీకరణ కావాలని ఆత్మ బలిదానాలు చేసుకున్నారని అలాంటి మాదిగ అమరవీరులకు ఈరోజు వర్గీకరణ అయినందుకు వారికి ఘనమైన నివాళులు అర్పించి అనంతరం మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి మాట్లాడుతూ.. ఈ వర్గీకరణ విజయం మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగలు సాధించుకున్న విజయమని ఇందులో కాంగ్రెస్ పార్టీ చేసింది ఏమీ లేదని కేవలం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది కాబట్టి అసెంబ్లీలో వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించిందని అన్నారు. ఎస్సీల వర్గీకరణ కోసం మాదిగ జాతి 30 సంవత్సరాల పైగా అలుపెరుగకుండా పోరాటం చేసిందని , ప్రాణ త్యాగం చేశారని లాఠీ దెబ్బలు తిన్నారని ఎంతోమంది మీద కేసులు అయితే జైల్లో పాలు అయ్యారని మరియు ఎమ్మార్పీఎస్ మీద మందకృష్ణ మాదిగ మీద పాలకులు ఎంత కుట్రలు చేసినా కూడా అన్నిటిని తట్టుకొని, విజయం సాధించామని ఈ విజయానికి సహాయ సహకారాలు అందించిన ప్రధానమంత్రి మోడీ మొదలుకుంటే ఎమ్మార్పీఎస్ కు మద్దతుగా నిలిచిన యావత్తు సమాజానికి, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరిగిన సభలకు సమావేశాలకు వచ్చిన ప్రతి మాదిగ బిడ్డకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా మాదిగ జాతి పక్షాన మంద కృష్ణ మాదిగ పక్షాన చేతులెత్తి నమస్కరిస్తున్నామని, కృతజ్ఞతలు చెప్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంద కృష్ణ మాదిగ గారి పెద్దన్న మంద ఇద్దయ్య మాదిగ, మాజీ ఎంఆర్పిఎస్ జాతీయ పోలిట్ బ్యూరో సభ్యులు బొడ్డు దయాకర్ మాదిగ, ఎమ్మెస్ పి రాష్ట్ర నాయకులు పుట్ట రవి మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జన్ను దినేష్ మాదిగ, జిల్లా ఇన్చార్జి మంద రాజు మాదిగ, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు బండారి సురేందర్ మాదిగ , మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాతీయ నాయకులు కుమ్మరి రాజయ్య మాదిగ, మంద చిన్న రాజు మాదిగ, కొత్తూరి ప్రభాకర్ మాదిగ, మాదిగ యువసేన జాతీయ నాయకులు చాతల్లా శివ మాదిగ, ఎమ్మార్పీఎస్ సోషల్ మీడియా ఇన్చార్జ్ మంద వర్ధన్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ నాయకులు బొక్కల నారాయణ మాదిగ, అక్కెనకుంట వెంకటస్వామి మాదిగ, తిప్పారపు మల్లేష్ మాదిగ, మంద స్వరాజ్ మాదిగ, బొక్క రాజేష్ మాదిగ సిలువేరు బిక్షపతి మాదిగ, మాజీ కార్పొరేటర్లు ప్రకాష్ మాదిగ, మేకల బాబు మాదిగ, రేణుకుంట్ల రాజేంద్ర మాదిగ,ఎర్ర రామ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసిన రేవంత్ సర్కార్

**• నిరాశ పరిచిన రాష్ట్ర బడ్జెట్ • విద్యా రంగానికి అరకొర నిధులు • రాష్ట్ర ప్రజలని ప్రైవేట్ విద్య వైపు నెడుతున్న ప్రభుత్వ విధానాలు • మొత్తం బడ్జెట్: 3,04, 965 కోట్లు అందులో • విద్యా శాఖకు కేటాయించింది 23,108 కోట్లు(7.57%) మాత్రమే! • గత బడ్జెట్ లో విద్యారంగానికి: 21,292 కోట్లు(7.3%) • ఈ బడ్జెట్లో గత బడ్జెట్ కంటే 1,816 కోట్లు మాత్రమే అధికం • విద్యారంగానికి బడ్జెట్లో కేటాయింపులు అంతంత మాత్రమే! • ఇది అత్యంత విచారకరం. రాష్ట్ర విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసిన రేవంత్ సర్కార్ • బడ్జెట్‌ను సవరించాలి పిడిఎస్యు ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్**



**కరీంనగర్,మార్చ్19(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించకుండా కేవలం మొక్కుబడిగా 7.57% నిధులు కేటాయించ డాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం బడ్జెట్ ను మళ్లీ సవరించాలి PDSU(ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత) ఈ సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అని కేటాయించిన 7.57% నిధులు ఉద్యోగుల జీతాల కు మాత్రమే కేటాయించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 15% నిధులు కేటాయిస్తామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారన్నారు. విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తున్నాం అని డప్పులు కొట్టుకునే ప్రభుత్వం నిధులు లేకుండా అభివృద్ధి ఏ విధంగా జరుగుతుందని అడిగారు. విద్యార్థులకు స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకుండా, పెంచిన కాస్మోటిక్ చార్జీలు ఇవ్వకుండా నాణ్యమైన ఆహారాన్ని సంక్షేమ హాస్టల్లో అందించకుండా విద్యాభివృద్ధి ఏ విధంగా జరుగుతుందన్నారు. పేద మధ్యతరగతి విద్యార్థులు విద్యకు దూరం చేయడానికి మాత్రమే ఈ రాష్ట్ర బడ్జెట్ ఉంటుందే గాని విద్యార్థులకు పురోగభివృద్ధి దిశగా ఉండదన్నారు. పేద విద్యార్థులకు అండగా ఉంటాం, పేదలకు అండగా ఉంటాం అంటూ గొప్పలు చెప్పుకోవడమే కాదని ఆచరణలో చూపించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 15 శాతాన్ని విద్యారంగానికి కేటాయిస్తామన్న హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేలు,మంత్రులు,పిసిసి అధ్యక్షులు ప్రభుత్వ సలహాదారులు అధికార ప్రతిపక్ష నాయకులు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని గుర్తు చేశారు. సంబంధించిన ఎమ్మెల్యేలు మంత్రులు అందరూ ఏం చేస్తున్నారన్నారు. విద్యార్థుల ప్రజల ఆకాంక్షల నెరవేర్చే ఆలోచన ఇక్కడి అధికార ప్రతిపక్ష ప్రజాప్రతినిధులది కదా అని అడిగారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ని సవరించి విద్యారంగాన్ని విస్మరించకుండా అధిక నిధులు కేటాయించాలనిచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

# యువతను నిరాశపరిచిన రాష్ట్ర బడ్జెట్

**• నిరుద్యోగ భృతి,జాబ్ క్యాలెండర్, యూత్ డిక్లరేషన్ హామీలను విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం: డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తిరుపతి**

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి మార్చి19(పీసీడబ్ల్యు న్యూస్):** ఈరోజు తెలంగాణ శాసనసభలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క గారు ప్రవేశపెట్టిన బడ్జెట్లో యువతను విస్మరించిందని డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తిరుపతి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఉన్న యూత్ డిక్లరేషన్ లో భాగంగా రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలండర్,నిరుద్యోగ భృతి ,యూత్ కమిషన్ ను ఏర్పాటు చేస్తామని హామీలు ఇచ్చారు.కానీ ఈ బడ్జెట్లో నైనా నిరుద్యోగ యువత ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే అంతవరకు 4వేల రూపాయల నిరుద్యోగ భృతి కి నిధులు కేటాయిస్తారేమోనని ఆశలు పెట్టుకున్నారు. కానీ బడ్జెట్ ప్రసంగంలో ఎక్కడా కూడా ఎన్నికల్లో ప్రధాన డిమాండ్ గా ఉన్న నిరుద్యోగ భృతి పదమే ఊసెత్తకుండా నిరుద్యోగ యువతను మోసం చేసిందన్నారు. పేరుకు మాత్రమే జాబ్ కేలండర్ ప్రకటించి షెడ్యూల్ ప్రకారం నోటిఫికేషన్ వెయ్యడం లేదన్నారు. ప్రతి ఏడాది రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి కేవలం 57 వేల ఉద్యోగాలను మాత్రమే భర్తీ చేసి గొప్పలు చెప్పుకుంటుందన్నారు.స్వయం ఉపాధి రుణాలు 6000 కోట్ల రూపాయలు కేటాయిస్తున్నామని చెప్పి అది కూడా ఐదు లక్షల మంది వరకే ఇస్తామని ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగ యువత సుమారు 35 లక్షల మంది ఉన్నారు.రాజీవ్ యువ వికాసం పేరుతో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులో పేరు ఉంటేనే అర్హులని చెప్పడం సరైనది కాదన్నారు. గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డులు లేక చాలామంది ఇబ్బందులు పడ్డారు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నూతన రేషన్ కార్డులను మంజూరు చేస్తామని చెప్పి ఇప్పటివరకు మంజూరు చేయలేదు.రేషన్ కార్డు లింక్ పెట్టకుండా రాజీవ్ యువ వికాసం పథకాన్ని అర్హులైన నిరుద్యోగులు అందరికీ వర్తింప చేయాలి. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ బడ్జెట్లో ఉపాధిరంగానికి కేవలం 900



కోట్లు కేటాయించడం సరికాదన్నారు. ప్రభుత్వం వెంటనే బడ్జెట్ ను సవరించి నిరుద్యోగ యువత ఉద్యోగ ఉపాధి అవకాశాలకై రాష్ట్రంలో పెరుగుతున్న నిరుద్యోగ రేటును దృష్టిలో పెట్టుకుని బడ్జెట్ కేటాయింపులు చేయాలని డిమాండ్ చేశారు ప్రకటనలకు ఇస్తున్న ప్రియారిటి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంపై దృష్టి పెట్టడం లేదన్నారు. అదేవిధంగా క్రీడా రంగానికి కేవలం 465 కోట్ల నిధులు సరిపోవని అన్నారు ప్రతి గ్రామంలో మండల నియోజకవర్గ కేంద్రాల్లో క్రీడా మైదానాలను ఏర్పాటు చేస్తామని చెప్పినా ప్రభుత్వం బడ్జెట్లో మాత్రం అందుకు అనుగుణంగా కేటాయింపులు చేయకపోవడం క్రీడాకారులను విస్మరించిందన్నారు యూత్ డిక్లరేషన్ హామీల ప్రస్తావనే లేకుండా బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వం ప్రకటనలకు పరిమితమవుతున్నది.కాబట్టి యువతను విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ వ్యతిరేకంగా రేపు రాష్ట్రవ్యాప్తంగా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలకు పిలుపునిస్తున్నట్లు తెలిపారు.



## రక్తదాన శిబిరాల నిర్వహణ పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్ పి.ప్రావిణ్య

**హనుమకొండ, మార్చి 19(పి సి డబ్ల్యూ న్యూస్):** స్వతంత్ర సమరయోధులు షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతి పురస్కరించుకొని సంవేదన -2లో భాగంగా నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఫోరం ఆఫ్ ఆర్టిస్ట్స్ ఆక్టివిటీస్ (నిఫా), యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో మార్చి 21, 2025 తేదీ శుక్రవారం రోజున ఎంజీఎం హాస్పిటల్ వరంగల్ లో, మార్చి 21, 2025 తేదీ శుక్రవారం రోజున గవర్నమెంట్ హాస్పిటల్ పరకాలలో, హనుమకొండ జిల్లాలో, మార్చి 23, 2025 తేదీన ఆదివారం రోజున ఎంజీఎం హాస్పిటల్ వరంగల్ లో ఉదయం. 8:30 నిమిషాల నుండి మధ్యాహ్నం 2:30 నిమిషాల వరకు యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో ఈ మూడు రక్తదాన శిబిరాల నిర్వహణకు సంబంధించిన పోస్టర్ ను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య( ఐ.ఏ.ఎస్) మేడం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి.ప్రావిణ్య మేడం మాట్లాడుతూ బ్రిటిష్ పాలన నుంచి దేశాన్ని రక్షించేందుకు ఎన్నో త్యాగాలు చేసిన మహానుభావులను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని దేశ సమైక్యత సంస్కృతిక సాంప్రదాయాలను కాపాడేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నిఫా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కే.యాదవ రాజు, సామాజిక వేత్త టీ.వి అశోక్ కుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం “ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ “ సాధించడం కోసం 1,50,000 యూనిట్ల బ్లడ్ ను కలెక్ట్ చేయడం కోసం అంతర్జాతీయ స్థాయిలో 20 దేశాలలో, భారత్ లో 28 రాష్ట్రాలు, 6 కేంద్రపాలిత ప్రాంతాలు, 800 జిల్లాలలో, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో ఈ రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో నేషనల్ యూత్ ప్రాజెక్ట్, వివిధ స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు, ఎన్.ఎస్.ఎస్, ఎన్.సి.సి వాలంటరీ ల సహకారంతో మొత్తం 150 రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నాము. 18 - 60 సంవత్సరాల వారు ఆరోగ్యంగా ఉన్న స్త్రీ, పురుషులు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలనుకునే రక్తదాతలు బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) 9490115105, కొత్తకొండ అరుణ్ కుమార్ 9666109108, బొట్టు కమలాకర్ 9951751796, గజ్జెల సుమన్ 9494804438, అలువల పృథ్వి 7993997791, ఉప్పరపల్లి రాజ్ కుమార్ 9032714136, మునిగాల రాంప్రసాద్ 9959966257, %ాఖ% ముస్తఫా 8639865411, ఊరటి రవికుమార్ 9885795510, మోడం రాజశేఖర్ 9000363432, మండల భూపాల్ 9955004419, అల్లాడి సాయిరామ్ 8008517442 ఫోన్ నెంబర్లకు కాల్ చేసి పేరు నమోదు చేసుకోగలరు. ఈ కార్యక్రమంలో నిఫా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కే.యాదవ రాజు, సామాజిక వేత్త టీ.వి అశోక్ కుమార్, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వి, ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, ఊరటి రవికుమార్, సృజన, జ్యోతి, భావన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు, ఎస్.కె ముస్తఫా, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), యాద రవి కుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మండల భూపాల్, మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెళ్ళి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశలు బారెడు ఆచరణ మూరెడు

**గత బడ్జెట్ పై శ్వేత పత్రం ప్రకటించాలి**

**ఎన్నికల హామీలు అమలయ్యే విధంగా బడ్జెట్ సవరించాలి**

**వ్యవసాయ రంగానికి కనీసం 10% కేటాయించకపోవడం శోచనీయం**

**ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్**



**నర్సంపేట మర్చి 19,( పీసీ డబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మూడు లక్షల నాలుగువేల తొమ్మిది వందల అరవై ఐదు కోట్ల రూపాయలు బడ్జెట్ అంకెల్లో గొప్పగా కనిపిస్తున్నప్పటికీ ఆచరణలో కేటాయింపులను చూస్తే ఎన్నికల హామీలు అమలయ్యే విధంగా లేవని, గత బడ్జెట్ కేటాయింపులపై ఖర్చులపై ప్రభుత్వానికి ఎంత మాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే శ్వేత పత్రం విడుదల చేయాలని అఖిలభారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ పై పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఎన్నో ఆశాజనకమైన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ప్రజల ఆశలను అడియాశలు చేసిందని ఈ బడ్జెట్ లోనైనా హామీలన్నీ అమలయ్యే విధంగా కేటాయింపులు ఉంటా యని ఆశిస్తే ప్రజలకు శఠగోపం పెట్టారని ఆరు గ్యారెంటీలను అరకొర అమలుచేసి ప్రచారా ఆర్భాటం చేస్తున్నారని అలాగే 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తున్నామని అసెంబ్లీలో తీర్మానం చేసి బడ్జెట్లో మాత్రం అందుకు అనుగుణంగా కేటాయింపులు లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రధాన భూమిక పోషించే వ్యవసాయ రంగానికి కేవలం 24,439 కోట్లు కేటాయించి చేతులు దులుపుకున్నారని వాస్తవ సాగుదారులకు నేటికీ 2 లక్షల రుణమాఫీ పూర్తిగా అమలు కాదని రైతు భరోసా రైతుల ఎకౌంట్లో పడలేదని ధాన్యానికి క్వింటాకు 500 బోనస్ రైతులం దరికీ వర్తింపజేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. నష్టపోయిన రైతులకు ఎలాంటి పరిహారాన్ని నిధులు కేటాయించకపోవడం అన్యాయం అన్నారు. ఇప్పటికైనా గత బడ్జెట్ ఖర్చులపై శ్వేతపత్రం విడుదల చేసి ఎన్నికలు వచ్చిన హామీలన్నీ అమలయ్యే విధంగా బడ్జెట్ సవరణలు చేయాలని డిమాండ్ చేశారు లేకపోతే ప్రజల నుంచి ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు.

# తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌ను తీవ్రంగా వ్యతిరేకించిన కెవిపిఎస్

- **రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు**
- **కాగితాల్లో అంకెలు పెంచుతూ ఖర్చులో తుంచుతారా...?**
- **చేవెళ్ల డిక్లరేషన్ అమలుకు కేటాయింపులేవి..?**
- **అంబేద్కర్ అభయహస్తం అటుకెక్కినట్టేనా..?**
- **బడ్జెట్‌పై 20న రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు...?**
- **కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు..?**




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చి 19(పిసిడబ్ల్యూ న్యూస్):** 2025-26 ఆర్థిక సంవత్సరంలో 3,04,965 కోట్ల రూపాయలతో రాష్ట్ర ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ లో 40,231, 61, 80 కోట్ల రూ. లతో ఎస్సీ ఎస్ డి ఎఫ్ క్రింద కేటాయించారని కాగితాల్లో అంకెలు పెంచుతూ ఖర్చులు తుంచుతున్నారని ప్రభుత్వం ప్రకటించిన చేవెళ్ల డిక్లరేషన్ అమలుకు కేటాయింపు జరగలేదని అంబేద్కర్ అభయహస్తానికి ఏటా 750 కోట్ల రూపాయల కేటాయిస్తామన్న వాగ్దానం నిలబెట్టుకోలేకపోయిందని బడ్జెట్ ను సవరించి దళితుల జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించి వారి ప్రత్యక్ష ప్రయోజనాల కోసం ఖర్చు చేయాలని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు డిమాండ్ చేశారు బుధవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ పై కెవిపిఎస్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు మాట్లాడారు రాష్ట్రంలో సుమారు 18 శాతం ఉన్న దళితులకు ప్రతి ఏటా బడ్జెట్లో అంకెలు పెంచుతూ ఖర్చులు మాత్రం తుంచుతున్నారని 2024- 25 ఆర్థిక సంవత్సరంలో కేటాయించిన బడ్జెట్ లో నూటికి 30% కూడా ఖర్చు చేయలేదన్నారు 2023- 24 బడ్జెట్లో 13,617 కోట్ల రూపాయలు ఖర్చు చేయలేదని ఆర్థిక మంత్రి శాసనసభలో ప్రకటించడం విడ్డురంగా ఉందన్నారు కాగితాల్లో అంకెలుపెద్ద మొత్తాలలో పెంచుతున్నారని అవి ఖర్చు చేయని నిధులను సబ్ ప్లాన్ చట్టం ప్రకారంగా వచ్చే ఏడాది బడ్జెట్లో ఖర్చు చేయాలని చట్టం నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని చెప్పారు దళితుల యొక్క ఆవాసాలు విద్యా వైద్యం రహదారులు త్రాగునీరు వంటి మౌలిక ప్రత్యక్ష ప్రయోజనాలపై దృష్టి సారించలేదని చెప్పారు రాష్ట్రంలో 64 లక్షల జనాభా కలిగిన దళితులకు కనీస ప్రాథమిక అవసరాలు తీర్చే విధంగా బడ్జెట్ ను సవరించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ ఏ బి సి గ్రూపులుగా విడగొట్టిన ప్రభుత్వం, పెరిగిన దళిత జనాభా దామాషా ప్రకారంగా రిజర్వేషన్లు పెంచలేదన్నారు గత ఏడాది క్రిందట చేవెళ్ల డిక్లరేషన్ ప్రకటించిన ప్రభుత్వం ఏటా 750 కోట్ల రూపాయలు కేటాయిస్తామని 12 లక్షల రూపాయలు అంబేద్కర్ అభయహస్తం కింద కేటాయిస్తామన్న మాటకు ఈ బడ్జెట్ లో నయా పైస కేటాయించలేదన్నారు మూడు కార్పొరేషన్లుగా విడగొట్టి దళితుల యొక్క మౌలిక అభివృద్ధికి కృషి చేస్తామన్న మాట నీటి మూటగా మారిందన్నారు ప్రభుత్వం ఏర్పడి 14 మాసాలు గడిచినప్పటికీ దళిత అభివృద్ధి శాఖకు ఎందుకు మంత్రిని నియమించలేదో చెప్పాలన్నారు. 2020-21 లో 16,534 కోట్లు కేటాయించగా 11884 కోట్లు ఖర్చు చేశారని, 2021- 22లో 21,306 కోట్లు కేటాయించగా 17085 కోట్ల రూపాయలు ఖర్చు చేశారని 2022- 23 బడ్జెట్లో 33,937 కోట్లు కేటాయించగా 15440 కోట్లు ఖర్చు చేశారని 2023-24 బడ్జెట్లో 36,750 కోట్లు కేటాయించగా 14,648 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారని 2024- 25 బడ్జెట్లో 33,127 కోట్లు కేటాయించగా 9,824 కోట్లు మాత్రమే ఖర్చు చేసి సుమారు 70% నిధులు ఖర్చు చేయలేదని చెప్పారు. 70% బడ్జెట్ ఖర్చు చేయకుండా దళితుల అభివృద్ధి ఎలా సాధ్యమన్నారు. రాష్ట్రంలో దళితులు అసైన్డ్ భూములకు పట్టాలు ఇవ్వాలన్నారు సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ ఛార్జీల బకాయి పెండింగ్లో ఉండటం సరికాదన్నారు. హాస్టల్ లో అద్దె భవనాల చెల్లింపులో జాప్యం జరుగుతుందన్నారు .ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం బాధితులకు సరైన సమయంలో చెల్లించడం లేదన్నారు కులాంతర వివాహాలు చేసుకున్న దంపతుల ప్రోత్సాహకాలు కూడా ఏళ్ల తరబడి పెండింగ్లో ఉంటున్నాయని చెప్పారు ఎస్సీ కార్పొరేషన్ రుణాలు 2016 నుంచి నేటి వరకు పెండింగ్లో ఉండటం విచారకరమన్నారు గత ఏడాది సుమారు పది శాఖలకు ఒక్క రూపాయి కూడా ఖర్చు చేసిన దాఖలాలు లేవన్నారు పేదల భూ పంపిణీ ఊసే లేదన్నారు దాడులకు గురవుతున్న వారికి నష్టపరిహారం తక్షణ సహాయం అందించడం లేదన్నారు.పునరావాసం కల్పించడం లేదని చెప్పారు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం హైపర్ కమిటీ సమావేశం జరగట్లేదన్నారు ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల పై నోడల్ ఆఫీసర్ ద్వారా ఆడిట్ చేయించాలన్నారు సబ్ ప్లాన్ నిధులలో జవాబు ద్వారా తనాన్ని పెంపొందించాలని ఎస్సీ ఎస్టీ శాఖల సంక్షేమ అభివృద్ధి పథకాలను సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు బడ్జెట్ అసెంబ్లీ సమావేశాలు చర్చల సందర్భంగా ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క మొత్తం దళితుల గిరిజనుల సబ్ ప్లాన్ నిధులపై ప్రత్యేక చర్చను ఏర్పాటు చేసి ఒక శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు బడ్జెట్ పై పునరాలోచన చేసి దళిత అభివృద్ధి శాఖకు మంత్రిని నియమించాలన్నారు చేవెళ్ల డిక్లరేషన్ అమలుకు సరిపడా నిధులు కేటాయించాలని అంబేద్కర్ అభయహస్తానికి ఏటా 750 కోట్ల రూపాయలు కేటాయిస్తామన్న మాట నిలబెట్టుకోవాలని కోరుతూ మార్చి 20న రాష్ట్రవ్యాప్తంగా బడ్జెట్ పై నిరసన కార్యక్రమాలు చేపట్టాలని కెవిపిఎస్ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు

# కరీంనగర్ బల్దియా పై కాషాయ జెండా ఎగురవేద్దాం..

- **మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలే ప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండా: భవిష్యత్తు కార్యాచరణ కోసం 21న కరీంనగర్లో సమావేశం...**
- **కేంద్ర ప్రభుత్వ స్మార్ట్ సిటీ నిధులతోనే కరీంనగర్ రూపు రేఖలు మారాయి...**
- **బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...**



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, మార్చి19 (పీసీడబ్ల్యు న్యూస్):** కరీంనగర్ నగరపాలక సంస్థపై కాషాయ జెండా ఎగర వేసేందుకు సిద్ధం కావాలని , ఆ లక్ష్యంతో కార్పొరేషన్ లోని బిజెపి శ్రేణులంతా సమిష్టి కృషి చేయాలని జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం రోజున కరీంనగర్ లోని జిల్లా పార్టీ కార్యాలయంలో బిజెపి కరీంనగర్ ముఖ్యనేతల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ నగర అభివృద్ధి కేవలం కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన స్మార్ట్ సిటీ నిధులతో జరిగిందని, పట్టణ ముఖచిత్రం మార్చడానికి కేంద్ర ప్రభుత్వం వందల కోట్ల నిధులను మంజూరు చేసిందన్నారు. కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ చొరవతోనే స్మార్ట్ సిటీ నిధులు వచ్చాయని, కరీంనగర్లో అమృత్ పథకం కింద 24 గంటల మంచినీటి సదుపాయాన్ని తీసుకువచ్చిన ఘనత కేంద్ర ప్రభుత్వందేనన్నారు. కరీంనగర్ పట్టణం కోతి రాంపూర్ ప్రజలకు ప్రజలకు జీవన్మరణ సమస్యగా మారిన డంపింగ్ యార్డ్ సమస్య విముక్తి కోసం కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు .కరీంనగర్ పట్టణ అభివృద్ధికి ప్రధాన కారణం కేంద్ర ప్రభుత్వమేనని , కరీంనగర్ పట్టణానికి స్మార్ట్ సిటీ హోదా ఇచ్చి , వందల కోట్ల నిధులు అందించి , నేడు పట్టణ ముఖచిత్రాన్ని మార్చిందన్నారు. కరీంనగర్ నగర అభివృద్ధి కి బిజెపి కట్టుబడి ఉందని , ఇన్నేళ్లుగా కరీంనగర్లో జరిగిన అభివృద్ధి మోడీ ప్రభుత్వ నిధులతోనేన్న విషయం నగర ప్రజలందరికీ అర్థమైందన్నారు. అందుకే కరీంనగర్ పట్టణ ప్రజలంతా బిజెపి వైపు చూస్తున్నారని, నగరపాలక సంస్థపై కాషాయం జెండా ఎగరవేయడానికి తాజా మాజీ కార్పొరేటర్లు , పార్టీ శ్రేణులందరూ తగిన కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పై కాషాయ జెండా ఎగురవేస్తే కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సారథ్యంలో నగరం మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. అందుకే ఆ దిశలో భవిష్యత్తు కార్యాచరణ కోసం 21న కరీంనగర్లో ముఖ్యమైన సమావేశం నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మాజీ మేయర్ సునీల్ రావు, డి .శంకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమల ఆంజనేయులు , మాజీ ఎంపీపీ వాసాల రమేష్, సీనియర్ నాయకులు కన్నబోయిన ఓదెలు, అసెంబ్లీ కన్వీనర్ దుబ్బాల శ్రీనివాస్, కరీంనగర్ నగర జోన్ బాధ్యులు, అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 10వ తరగతి పరీక్షలు పక్కడ్బందీగా నిర్వహించాలి

- **వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**హనుమకొండ, మార్చి 19(పిసిడబ్ల్యూ న్యూస్):** ఈనెల 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు పదవ తరగతి వార్షిక పరీక్షలను అధికారులు సమన్వయంతో పక్కడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. బుధవారం కలెక్టరేట్లో సంబంధిత శాఖల అధికారులతో పరీక్షల నిర్వహణపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 పరీక్షలు నిర్వహిస్తారని, జిల్లాలో 49 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, 49 పంది ముఖ్య పర్యవేక్షకులు 49 మంది శాఖ అధికారులు, మూడు ఫ్లయింగ్ స్క్వాడ్లు , నలుగురు కస్టోడియన్లు 461 మంది ఇన్విజిలేటర్లను నియమించామని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు, 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్ష కేంద్రాల సమీపంలో జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచాలన్నారు. వేసవి దృష్ట్యా పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు తాగునీరు, నిరంతర విద్యుత్ కల్పించడంతోపాటు ఏ ఎన్ ఎం ,ఫస్ట్ ఎయిడ్, ఓ ఆర్ ఎస్ తో అందుబాటులో ఉండాలని, ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన రూట్లలో ప్రశ్న, జవాబు పత్రాలు తరలింపు సమయంలో పోలీస్ అధికారులు తప్పనిసరిగా ఉండాలన్నారు. మాస్ కాపీయింగ్ జరగకుండా చూడాలని అన్నారు. విద్యార్థులు ఎలాంటి భయభ్రాంతులకు గురి కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, డీఈఓ జ్ఞానేశ్వర్, జిల్లా పరీక్షల సహాయ కమిషనర్ కే అరుణ, డీఎంహెచ్ఓ డాక్టర్, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సిపిఎం అధ్వర్యంలో ఘనంగా మల్లు స్వరాజ్యం వర్ధంతి



**గార్ల, మార్చి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు నిజం నవాబు పెత్తందార్లు, భూస్వాములపై మాటలతో తూటాలు పేల్చిన వీరవనిత మల్లు స్వరాజ్యమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి లు అన్నారు. స్దానిక మంగపతిరావు భవనం లో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, మాజీ ఎమ్మెల్యే మల్లు స్వరాజ్యం మూడవ వర్ధంతి ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లు స్వరాజ్యం చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఉన్నత వర్గం లో జన్మించిన మల్లు స్వరాజ్యం చిన్న తనం నుంచే పోరాట తత్వాన్ని అలవరచుకొని కమ్యూనిస్టు పార్టీ లో చురుకైన పాత్ర పోషిస్తూ నాటి తరం నాయకులు పుచ్చలపల్లి సుందరయ్య లాంటి మహనీయుల తో సాయుధ పోరాటం చేసి లక్షలాది ఎకరాలు భూమి ని పంచడం, తెలంగాణ ప్రజలను వెట్టి చాకిరీ నుండి విముక్తి చేయడంలో తనదైన పాత్ర పోషించారని అన్నారు.రజాకార్లకు మట్టి కరిపించేందుకు సాయుధ దళం లో తుపాకి పట్టిన స్వరాజ్యం, సిపిఎం పార్టీ ఎమ్మెల్యే గా అసెంబ్లీ లో ప్రజల సమస్యల పై తుపాకి తూటాల లాంటి మాటలతో ప్రభుత్వాన్ని నిలదిసిన ధైర్యశాలి అన్నారు.స్వరాజ్యం పోరాట స్ఫూర్తితో మహిళలు, సిపిఎం శ్రేణులు దోపిడీ ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని అన్నారు. సిపిఎం మండల నాయకులు,వివిధ ప్రజా సంఘాల నాయకులు తాళ్లపల్లి రమా, అలవాల రామకృష్ణ, సంగు నాగరాజు, ఎస్. ఉమావతి, పద్మ,టి.నాగేశ్వరరావు,రాంబాబు,కార్మికులు ఉన్నారు.

